ఈనాడు విశాఖపట్నం

సిటీ | సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

దర్యాప్తులో నిబంధనల ఉల్లంఘన

- ఎంవీపీ పోలీసుల తీరుతో విస్మయం
- దర్యాప్తు బాధ్యత మరో సి.ఐ.కి అప్పగింత
- డీసీపీ చొరవతో ముందడుగు

ఈనాడు, విశాఖపట్నం; న్యూస్‌టుడే, పెదవాల్తేరు

న్యాయశాస్త్ర విద్యార్థిని ఫొటోను మార్ఫింగ్ చేసి అసభ్య చిత్రాల్ని సృష్టించి వాట్సప్‌లలో పలువురికి పంపిన నిందితుడి విషయంలో పోలీసులు వేగంగా స్పందించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. యువతి విషయంలో అత్యంత హేయంగా ప్రవర్తించినప్పటికీ పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. సాక్షాత్తూ న్యాయశాస్త్ర విద్యార్థిని విషయంలోనే అడ్డగోలుగా ప్రవర్తిస్తుండడం నివ్వెరపరుస్తోంది.

నగరానికి చెందిన న్యాయశాస్త్ర విద్యార్థిని పట్ల తోటి విద్యార్థే అత్యంత అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఏకంగా ఫొటోలను మార్ఫింగ్ చేసి పలువురికి ...మిగతా 7లో


క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నగరంలో భారీ ర్యాలీ జరిగింది. బీచ్‌రోడ్‌లోని వైఎంసీఏ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు సాగింది.

అర్జీలు... విభజనను పూర్తిచేసిన సిట్

14 కేటగిరీలు

మూడో వంతు ఫిర్యాదులు ప్రైవేటు స్థలాలపైనే

న్యూస్‌టుడే, వన్‌టౌన్

భూదస్త్రాల తారుమారుపై వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) 14 కేటగిరీలుగా విభజించింది. వీటిలో రికార్డుల తారుమారు, మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులకు ఇచ్చిన భూములకు జారీ చేసిన ఎన్‌వోసీలు తదితరాలకు సంబంధించిన అంశాలపై సిట్ నేరుగా విచారిస్తోంది. దీనికోసం పోలీసు, రెవెన్యూ శాఖలకు చెందిన డీఎస్పీలు, తహసిల్దార్లతో కూడిన బృందాలు నిశితంగా ఆరా తీస్తున్నాయి. తమ పరిధిలోకి రాని అర్జీలను నేరుగా కలెక్టర్‌కు పంపి పరిష్కరించాలని సిట్ కోరుతోంది. మొత్తం అర్జీల్లో ప్రైవేటు స్థలాలు/భూములకు సంబంధించిన పొజిషన్‌పై 940 అర్జీలు వచ్చాయి. 22ఏ రిజిస్ట్రీ (నిషేధిత భూముల జాబితా)లో ఉన్న వాటిని ...మిగతా 7లో

సింహాద్రిలో విద్యుదుత్పత్తి పునః ప్రారంభం!

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ రెండో యూనిట్‌లో వార్షిక మరమ్మతు పనులు పూర్తయ్యాయి. ఆదివారం రాత్రి విద్యుదుత్పత్తి పునః ప్రారంభానికి సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్‌లోని వార్షిక మరమ్మతు పనుల నిమిత్తం జూన్ 22న సాయంత్రం 4గంటల సమయంలో అధికారులు విద్యుదుత్పత్తిని నిలుపుదల చేసిన సంగతి తెలిసిందే. సుమారు 51 రోజులుగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు శ్రమించి యూనిట్‌లోని అన్ని విభాగాల్లో మరమ్మతులు పనులను పూర్తిచేశారు. ఆదివారం రాత్రికి పనులు పూర్తికావడంతో యూనిట్‌ను లైటప్ చేసి విద్యుదుత్పత్తి పునః ప్రారంభానికి అధికారులు సిద్ధం చేశారు. అర్ధరాత్రి వేళ విద్యుదుత్పత్తిని పునః ప్రారంభిస్తే, సోమవారం ఉదయం కల్లా యూనిట్‌లో పూర్తిస్థాయి ఉత్పత్తి జరిగే అవకాశాలు ఉన్నాయని సంస్థ అధికారిక వర్గాలు తెలిపాయి.

నవబంధం

చిగురించేలా..

వితంతువులు, విడాకులు తీసుకున్న వారి వివాహ పరిచయవేదిక

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవితం కొన్ని ఆటుపోట్లను చవిచూపుతుంది. ఆ సమయంలో కొన్ని బంధాలను వదులుకోవాల్సి వస్తుంది. కానీ మిగిలిన జీవితాన్ని ఒంటరిగా గడిపేకంటే కొత్తబంధం వైపు అడుగులు వేయడమే ఉత్తమం. అలాంటివారిలో ఈనాడు పెళ్లిపందిరిడాట్ నెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివాహ పరిచయ వేదిక కొత్త ఆశలను రేపింది. వితంతువులు,



వివాహ పరిచయ వేదికకు హాజరైన వధూవరులు, వారి తల్లిదండ్రులు



తల్లిదండ్రులు ఇచ్చిన వధూవరుల వివరాలను వేదికపై వెల్లడిస్తున్న కృష్ణవేణి

విడాకులు తీసుకున్న మహిళలు, పురుషులకు ఆదివారం నగరంలోని సూర్యబాగ్‌లో ఉన్న వైశాఖి జల ఉద్యానవనంలో వివాహ పరిచయవేదికను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన వారు ఈ వివాహ పరిచయవేదికలో పాల్గొన్నారు. దీనికి నిర్దేశిత సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు వేదిక వద్ద స్పాట్ రిజిస్ట్రేషన్‌లు చేయించుకున్నారు. ఇలా వచ్చిన వారితో వేదిక కళకళలాడింది. వధూవరుల వ్యక్తిగత విషయాలను అందరికీ అర్థమయ్యేలా వ్యాఖ్యాత వి. కృష్ణవేణి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కొంత మంది వధూవరులు, వారి తల్లిదండ్రులు వేదికపైకి వచ్చి తమ కుటుంబ విషయాలను పంచుకున్నారు.

ఎంతో ఉపయోగకరం



ఏవో కారణాలతో వైవాహిక బంధాలు తెగిపోయిని వారికి కొత్త జీవితం ప్రసాదించేలా ఏర్పాటు చేసిన ఈ వివాహ పరిచయ వేదిక చాలా ఉపయుక్తంగా ఉంది. పెళ్లి సంబంధాలు కుదుర్చుకోవడం ప్రస్తుతం ఎన్నో వ్యయప్రయాసాలతో కూడిన విషయంగా తయారైంది. అలాంటిది వితంతువులు, విడాకులు తీసుకున్న వారి కోసం ప్రత్యేకంగా వివాహ పరిచయ వేదిక ఏర్పాటుచేయడం బాగుంది. ఎన్నో ఆశలతో ఇక్కడకు వచ్చిన మాకందరికీ ఊరటనిచ్చింది.

–కె.చంద్రమౌళి, హైదరాబాద్

సంతృప్తికరంగా ఉంది



'ఈనాడు పెళ్లిపందిరిడాట్ నెట్' వారు ఏర్పాటు చేసిన వివాహ పరిచయవేదిక మాలో ఆశలు రేపింది. వితంతువులు, విడాకులు తీసుకున్నవారికి మరో సంబంధం కోసం ఎదురు చూడడం తప్ప అంత చొరవగా ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. అలాంటివారికి ఇన్ని సంబంధాలు ఒకచోట చేర్చి నచ్చినవి ఎంచుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించడం బాగుంది.

–మీనాకుమారి, పార్వతీపురం

క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

ఘనంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

షీలానగర్(అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణంలో ఎస్టీబీఎల్ సినీవరల్డ్, విశాఖ జిల్లా కబడ్డీ సంఘం సంయుక్తంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులంతా క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గెలుపోటములను మనస్ఫూర్తిగా స్వీకరించాలన్నారు. ఎస్టీబీఎల్ ఛైర్మన్ గుత్తికొండ బాలాజీ మాట్లాడుతూ దేశంలో క్రికెట్‌తో పాటు కబడ్డీకి మంచి ఆదరణ ఉందన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం అతిథులంతా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలి పోటీలో లంకెలపాలెం మహిళ జట్టు, విశాఖ మహిళ జట్టు తలపడింది. 23-17 పాయింట్ల తేడాతో విశాఖ జట్టు గెలుపొందింది.

ఈ పోటీలు మూడు రోజులు పాటు ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో జరుగుతాయని జిల్లా కబడ్డీ సంఘ కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇంద్రసేనారెడ్డి, గంగామహేశ్, సోమేశ్, నాయకులు ఎస్.అనంతలక్ష్మి, కల్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



గాలి బుడగలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పల్లా, బాలాజీ తదితరులు



పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

3 నెలల చిన్నారి అపహరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ఇప్పుడే వస్తాను.. పాపను చూస్తుండమంటూ అంటూ వెళ్లొచ్చేలోపు పాపతో సహా ఉడాయించాడు ఆటోడ్రైవర్.. చేసేది లేక పోలీసులను ఆశ్రయించింది బాధితురాలు.. పోలీసులు అపహరణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగదాంబ కూడలిలో యాచన చేసే కె.రమణమ్మ పెందుర్తి వెళ్లాలని మూడు నెలల పాపతో ఆటో ఎక్కింది. ఆటోడ్రైవరు రెడ్నంగార్డెన్ మీదుగా వెళదామని.. అక్కడ తనకు కాస్త పని ఉందని చెప్పి ఆటోను అటువైపు పోనిచ్చాడు. ఆటో రెడ్నం గార్డెన్‌లో ఉండగా.. చిన్నారిని చూస్తుండాలని. . తను ఇప్పుడే వస్తానని ఆటోడ్రైవర్‌కు చెప్పి ఆటో దిగి వెళ్లింది. ఆమె తిరిగి వచ్చి చూసేసరికి ఆటో కనిపించలేదు. చుట్టుపక్కల ఎంత వెదికినా జాడలేకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. సి.ఐ. బెండి వెంకటరావు కేసు నమోదు చేసి సంఘటనా స్థలానికి చేరుకొని ఆరాతీశారు. జగదాంబ మసీదు వద్ద సీసీ కెమెరాలను పరిశీలించారు. అయితే రమణమ్మకు మాత్రం ఆటోకు సంబంధించి నెంబర్ గాని, ఇతర వివరాలు తెలియకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రమణ భర్త భాస్కరరావు కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. అపహరణ జరిగిన పాప నాల్గో సంతానమని తెలిపారు.



అపహరణకు గురైన చిన్నారి



బాధితులు రమణమ్మ, భాస్కరరావు

కూలికి వెళ్తే... ప్రాణం పోయింది

గోడ కూలి ఐటీఐ విద్యార్థి మృతి

మింది(అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే:

కుటుంబ పోషణకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన కొడుకు... వారికి చేయూతనివ్వాలనుకున్నాడు. ఐటీఐ చదువుతూనే సెలవుల్లో కూలి పనులకు వెళ్తూ...సాయం చేస్తున్నాడు. అలా చేదోడువాదోడుగా ఉంటున్న కుమారుడు అనుకోని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో... ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించారు.

శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన శ్రీను, సరస్వతి దంపతులు ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి మిందిలో నివాసం ఉంటున్నారు. వీరికి చిన్నారావు, బాలు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీను కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. పెద్ద కుమారుడు చిన్నారావు(18) ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఐటీఐలో ఫిట్టర్ కోర్సు చేస్తున్నాడు. ఆదివారం సెలవు కావడంతో రాము అనే వ్యక్తితో కలిసి కూలి పనికి వెళ్లాడు. ఓ పాత మరుగుదొడ్డి గోడను తొలగిస్తుండగా... ప్రమాదవశాత్తు గోడ కూలి చిన్నారావుపై పడింది. దీంతో తీవ్రరక్తస్రావమై చిన్నారావు ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న గాజువాక సీఐ ఇమ్మానుయేల్‌రాజు, ఎస్సై మన్మధరావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనా స్థలంలో కూలిన గోడ

నష్టపరిహారానికి బంధువుల డిమాండ్

చేతికి అంది వచ్చిన కొడుకు చనిపోవడంతో చిన్నారావు కుటుంబం రోడ్డున పడిందని....బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని బంధువులు డిమాండ్ చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలిస్తుంటే అడ్డుకుని న్యాయం చేయాలని కోరారు. పనికి తీసుకెళ్లిన రాము, పని అప్పగించిన ఇంటి యజమానురాలు సుజాతతో మాట్లాడి బాధిత కుటుంబానికి పరిహారం ఇప్పించాలన్నారు. దీంతో ఒకింత అసహనానికి గురైన ఎస్సై మన్మధరావు మృతుడి బంధువులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహంతో డిమాండ్ చేయకూడదని, కేసు నమోదు చేస్తున్నామని కాబట్టి తప్పకుండా న్యాయం జరుగుతుందని వారికి నచ్చజెప్పారు. ఆ తర్వాత మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. పని అప్పగించిన ఇంటి యజమానురాలు సుజాత మాట్లాడుతూ... తనకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని, రూ. 11 వేలకు గుత్తగా రాముకు పనులు అప్పగించానన్నారు. అవసరమైతే బాధితులకు రూ.5 వేలు ఇస్తానని చెప్పారు. చిన్నారావును పని తీసుకెళ్లిన రాము ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు.





విలపిస్తున్న కుటుంబ సభ్యులు... చిన్నారావు (పాతచిత్రం)

లఘుచిత్రం తీసేద్దాం.. బహుమతి పట్టేద్దాం..

➡ దివ్యాంగుల స్వావలంబనపై లఘుచిత్ర పోటీకి ఆహ్వానం

➡ ఆరు విభాగాల్లో రూ. 4 లక్షలు గెలుచుకునే అవకాశం

న్యూస్‌టుడే - పెందుర్తి

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ పథకాల అమలు, నిర్వహణ, సృజనాత్మక ఆలోచనలకు సంబంధించి ప్రజా భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రతిభావంతులకు అవకాశం కల్పించడం ద్వారా మరుగున పడిపోతున్న నైపుణ్యం, ప్రతిభ, ఆలోచనలకు వెలికితీస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, సంక్షేమ పథకాల ప్రకటనలు, లోగోలు, పథకాలకు పేర్లు, తదితర అంశాల్లో భాగస్వామ్యులను చేసి వారిలోని ప్రతిభను వినియోగించుకుంటున్నారు.

మైగవ్ వేదికపై పోటీలు నిర్వహించి బహుమతులు అందివ్వడమే కాకుండా స్వయంగా ప్రధాని లేదా సంబంధిత మంత్రిత్వ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులను కలిసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని దివ్యాంగ జన సాధికార విభాగం 'దివ్యాంగజనుల సాధికారత' అంశంపై లఘుచిత్ర పోటీలకు ఆహ్వానం పలికింది. ఆరు విభాగాల్లో జరిగే ఈ పోటీలో తుది విజేతలకు రూ. 4 లక్షల బహుమానం అందిస్తామని ప్రకటించారు.

పోటీకి నిబంధనలు ఇవే...

- ★ ఈ పోటీలో ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చు.
- ★ లఘుచిత్రాన్ని భారతీయ అధికార భాషల్లో ఏ భాషలోనైనా రూపొందించవచ్చు. అయితే ఆంగ్లంలో సబ్ టైటిల్స్ ఉండాలి.
- ★ లఘుచిత్రాలను ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా చిత్రీకరించవచ్చు.
- ★ పోటీకి పంపే లఘుచిత్రాలు ఆగస్టు 9, 2016 తర్వాత చిత్రీకరించినవై ఉండాలి.
- ★ హెచ్‌డీ ఫార్మాట్‌లో రూపొందించిన లఘు చిత్రం నిడివి 5 నిమిషాలకు మించకుండా ఉండాలి.
- ★ పోటీకి సంబంధించిన దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోగా మైగవ్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో పంపాలి.
- ★ చిత్రీకరించిన లఘుచిత్రాలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.
- ★ మైగవ్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియో యూఆర్ఎల్, దరఖాస్తు, ధ్రువీకరణ పత్రం, లఘుచిత్రం నిర్మించిన వ్యక్తి చిత్రం, చిత్రంలోని సన్నివేశాలకు సంబంధించిన చిత్రాలను పంపాలి.



ఆరు విభాగాలు.. రూ. 4 లక్షలు

దివ్యాంగజనుల సాధికారతపై నిర్మించే లఘుచిత్రాలకు సంబంధిత మంత్రిత్వ శాఖ నిర్దేశించిన ఆరు విభాగాల్లో ఏదైనా ఒక విభాగాన్ని నేపథ్యంగా ఎంచుకోవచ్చు. ప్రతి విభాగంలో విజేతలైన ఒక్కరికి మాత్రమే రూ. 4 లక్షలు బహుమానంగా అందజేస్తారు.

- ★ దివ్యాంగజనులకు అందజేస్తున్న ఉపకార వేతనాల వల్ల ఉపయోగాలు.
- ★ వారికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ ఉపకరణాలు, ఇతర ఉపకరణాల వల్ల ప్రయోజనం.
- ★ దివ్యాంగజనుల అభివృద్ధికి ప్రభుత్వం జాతీయ వికలాంగుల అభివృద్ధి, ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలతో ప్రయోజనాలు.
- ★ వారికి అనుకూలమైన భవనాల నిర్మాణం వల్ల కలిగే ఉపశమనం.
- ★ దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు.
- ★ దివ్యాంగుల సేవలో పనిచేస్తున్న ఎన్జీవో సంస్థలతో ప్రయోజనాలు.

పై విభాగాలకు సంబంధించిన అంశాల్లో లఘుచిత్రాలను రూపొందించాల్సి ఉంటుంది. ఇతర వివరాల కోసం https:///goo.gl/wqBMbR వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

అవగాహన కల్పించడమే లక్ష్యంగా...

ప్రభుత్వం నిర్వహిస్తున్న యాక్సెస్ బుల్ ఇండియా క్యాంపెయిన్‌పై అవగాహన కల్పించడంతో పాటు దివ్యాంగజనుల సాధికార సంస్థ ద్వారా దివ్యాంగులకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల సమాచారం సామాన్య ప్రజానీకానికి చేరువయ్యేలా ప్రకటనలు రూపొందించడం ఈ పోటీ ముఖ్య ఉద్దేశం. ఈ పోటీకి సంబంధించి దేశంలోని సామాన్య ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఎలక్ట్రానిక్ ఉపకరణం సాయంతో చిత్రీకరించిన హెచ్‌డీ ఫార్మాట్‌లోని లఘుచిత్రాలను మాత్రమే పోటీకి అనుమతిస్తారు. ఆయా అంశాలను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్ పర్యవేక్షిస్తోంది.



దివ్యాంగజన సాధికార మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో లఘుచిత్ర పోటీకి సంబంధించిన పేజీ

నగర యువతకు మంచి అవకాశం

విశాఖ నగరంలో అనేక మంది యువత లఘుచిత్రాలు నిర్మించడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పలు నేపథ్యాలను కథాంశాలుగా ఎంచుకుంటున్నారు. చరవాణి కెమెరా నుంచి 5 డీ కెమెరాల వరకు ఉపయోగించి సినిమాలకు దీటుగా లఘు చిత్రాలను చిత్రీకరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కల్పించిన ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజేతలుగా నిలిస్తే దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలతో పాటు... భారీ బహుమానం సొంతమవుతుంది. ఈ ప్రచార చిత్రాలను ప్రభుత్వం పలు మాధ్యమాల్లో ప్రదర్శిస్తుంది. ఇంకెందుకు ఆలస్యం... పదండి బహుమానం పట్టేద్దాం.

రొయ్య.. తస్సాదియ్య

ఒక్కొక్కటి కిలో తూగిన వైనం



సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ ప్రాంతాల్లో ఆదివారం మత్స్యకారుల చేతి వలలకు ఆల్‌రొయ్యలు చిక్కాయి. సాధారణంగా ఇవి సంచరించే రాళ్ల ప్రాంతంలోనే లభించినట్లు మత్స్యకారులు తెలిపారు. వాడపాలెం ప్రాంతానికి చెందిన ఏడుగురి వలలకు ఒక్కోటి సుమారు కిలో బరువుండే 30 ఆల్‌రొయ్యలు లభ్యమయ్యాయి. ఒక్కో రొయ్య సుమారు రూ. 1200 చొప్పున ధర పలుకుతుందని వారు పేర్కొన్నారు. వీటిని ఫిషింగ్‌హార్బర్‌కు తరలించాక చెన్నై, కేరళ, బెంగళూరు ప్రాంతాలకు ఎగుమతి చేస్తారన్నారు. వీటిని పెద్ద నక్షత్రాల హోటళ్లలో ఆహార పదార్థాలుగా వినియోగిస్తారని వారు పేర్కొన్నారు.

లోయలో పడిన గ్యాసు ట్యాంకరు

తగరపువలస: నగరం నుంచి ఝార్ఖండ్‌కు వెళ్తున్న గ్యాసుట్యాంకరు తగరపువలస వద్ద ఆదివారం తెల్లారి ప్రమాదానికి గురయ్యింది. గోస్తనీ నది వంతెనపై నుంచి కిందనున్న పాతిక అడుగుల లోయలో పడిపోయింది. భీమిలి పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. విశాఖ హెచ్‌పీసీఎల్ నుంచి భారతి గ్యాసు ట్యాంకరు 1700 టన్నుల గ్యాసుతో ఝార్ఖండ్ రాష్ట్రంలోని బొకారోకు వెళ్తోంది. తగరపువలస గోస్తనీ వంతెన వద్ద పక్కగా వెళ్తున్న కారును తప్పించే క్రమంలో అదుపుతప్పి వంతెన కిందనున్న నదిగర్భం లోయలోకి దూసుకుపోయింది. డ్రైవరు దిల్‌దార్ మహ్మద్‌కు చిన్నపాటి గాయాలయ్యాయి. సమీప ఇటుక బట్టీలో పనిచేస్తున్న వారు డ్రైవరును క్యాబిన్‌లో నుంచి బయటికి తీశాక ఆయన భయంతో పారిపోయినట్లు పోలీసులు చెప్పారు. భీమిలి ఎస్ఐ శ్రీను, రోడ్‌సేఫ్టీ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. గ్యాసు కంపెనీ సిబ్బందికి, ట్యాంకరు యజమానికి సమాచారం అందించారు. గ్యాసు లీకవకుండా హెచ్‌పీసీఎల్ టెక్నీషియన్ వెంకటేశ్వరరావు చర్యలు చేపట్టారు. ట్యాంకరును లోయలో నుంచి జాగ్రత్తగా బయటికి తీసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



గోస్తనీ నదీ వంతెన వద్ద ప్రమాద దృశ్యం

కేజీహెచ్ వర్గాలను అప్రమత్తం చేసిన కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో ఆక్సిజన్ కొరతతో పెద్ద ఎత్తున చిన్నారుల మరణాలు సంభవించిన నేపథ్యంలో నగరంలోని కేజీహెచ్ ఆసుపత్రి వర్గాలను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అప్రమత్తం చేశారు. మరోవైపు నాలుగురోజుల వరుస సెలవుల రావడంతో ఆక్సిజన్ వంటి అత్యవసర సామగ్రి నిల్వలు సరిపడ ఉంచుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ అర్జునకు కలెక్టర్ ఫోన్ చేసి సూచించారు. ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితిని ఆరా తీశారు. డీజిలు వంటివి సిద్ధం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఇక్కడ నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని డాక్టర్ అర్జున తెలిపారు.

'కండ'రగండులు

మిస్టర్ ఆంధ్రా క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: మెలితిరిగినట్టున్న ఉక్కునరాలు.. రాటుదేలిన ఇనుప కండరాలు... చూపుతిప్పుకోనీయకుండా రూపుదిద్దిన రూపాలు... ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 180 మందికి పైగా బాడీబిల్డర్లు. వారి ప్రతిభను చాటేందుకు ఆదివారం రాత్రి మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ కాంప్లెక్సులో ప్రదర్శన ఇచ్చారు. 'మిస్టర్ ఆంధ్రా క్లాసిక్ బాడీబిల్డింగ్' పోటీల ప్రారంభోత్సవంలో వారంతా మిరుమిట్లు గొలిపే విద్యుత్తుదీపాల నడుమ ఒంటిలోని ఉన్న కండలన్నింటినీ ప్రదర్శించారు.



భంగిమలు ప్రదర్శిస్తున్న బాడీబిల్డర్లు

అంతర్జాతీయ స్థాయిలో మెరవాలి: బాడీబిల్డర్లంతా భవిష్యత్‌లో మరింత ప్రతిభ కనబరచి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పతకాలు గెలుపొందాలని ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. పోటీల ముగింపోత్సవంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సైతం ఆనాడు వ్యాయామశాలలు స్థాపించి వాటిలో ప్రతి ఒక్కరికి శిక్షణ ఇచ్చేవారని, తద్వారా జాతీయోద్యమంలో ప్రతి ఒక్కరూ తుదివరకూ పోరాడే శక్తిని సమకూర్చిపెట్టేవారన్నారు. అనంతరం ఆయన విజేతలకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు అందజేశారు. ముగింపోత్సవంలో మను హెల్త్‌కేర్ జిమ్ అధినేత మను, సనపల వరప్రసాద్, కె.కృష్ణంరాజు, రామకృష్ణ, పి.నారాయణరావు, టి.ఎస్.సాల్మన్‌రాజు. వై.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీలు అందజేసిన ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్

పెందుర్తి

క్రీడలతో మానసిక ఉల్లాసం

పరవాడ, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అన్నారు. ఆదివారం వాడచీపురుపల్లిలో యువత శ్రమదానం చేసి తీర్చిదిద్దుకున్న క్రీడామైదానాన్ని ఆయన ప్రారంభించారు. యువత శ్రమించి లేవుట్‌లోని భూమిని మైదానంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఉపసర్పంచి కాంగ్రెస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం రావాడ గ్రామంలో ఆదివారం తోట అప్పారావు(54) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మికి చంద్రన్న బీమా పరిహారం కింద తొలి విడత రూ. 5 వేల మొత్తాన్ని మండల తెలుగు యువత అధ్యక్షుడు వియ్యపు చిన్న చేతుల మీదుగా అందజేశారు. మిగతా రూ.25 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. స్థానిక నేతలు కావలి రామస్వామి నాయుడు, విజయరామరాజు, బీమామిత్ర ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పాతికేళ్ల క్రితం ఏర్పడిన కాలనీ అంటే ఎంతో అభివృద్ధి చెందిందని అనుకుంటాం. కాని 72వ వార్డు శివారు సింహపురికాలనీని తీసుకుంటే.. అభివృద్ధి పెద్దగా కనిపించదు. కాలనీలో ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలు ఉన్నాయి. ఇటీవల కాలనీవాసులు జీవీఎంసీ అధికారుల వద్దకు కాళ్లు అరిగేలా తిరగ్గా తిరగ్గా ప్రధాన రహదారి, పాడైపోయిన సామాజిక భవనం పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.



అభివృద్ధికి నోచుకోని పార్కు

పాతికేళ్ల కాలనీ.. పడకేసిన అభివృద్ధి

- సింహపురికాలనీలో సమస్యల మోత
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు

వేపగుంట, న్యూస్‌టుడే

1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి హయాంలో ఈ కాలనీని ప్రారంభించారు. వుడా హౌసింగ్ బోర్డు సొసైటీ ఆధ్వర్యంలో కాలనీలో 320 ఇళ్లకు లేఅవుట్ వేసి నిర్మించారు. ఎంఐజీ, ఎల్ఐజీ, హెచ్ఐజీ మూడు విభాగాలుగా విభజించి కాలనీని నిర్మించారు. అప్పటి కాలువలు, రహదారులే ఇప్పటికీ కాలనీలో దర్శనమిస్తున్నాయి. అవి పూర్తిగా శిథిలమై పోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రధాన రహదారి నిర్మాణ పనులు

కాలనీలోని ప్రధాన సమస్యలు ఇలా..

★ ఏ వీధిలో చూసినా కాలువలు శిథిలావస్థకు చేరి మురుగునీరు పారడానికి వీలులేకుండా ఉన్నాయి. ★ ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. మిగతా రహదార్లు నడవడానికి వీలులేకుండా మారాయి. దీనికితోడు రహదారి మధ్యలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం గోతులు తవ్వేయడంతో కాలనీవాసులు రాకపోకలకు మరీ ఇబ్బందులు పడుతున్నారు. ★ కాలనీలో ఇటీవల పిడుగులు పడటంతో సుమారు 20 వీధి దీపాలు వెలగడం లేదు.★ కొన్నిచోట్ల ఇంకా ఖాళీ స్థలాలు ఉండటంతో వాటిల్లో తుప్పలు విపరీతంగా పెరిగిపోయాయి. పాముల సంచారం ఎక్కువై కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు.

★ సామాజిక భవనం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణానికి జీవీఎంసీ అధికారులు నిధులు మంజూరు చేశారు. దీంతో సామాజిక భవనం రూపురేఖలు మారనున్నాయి. దీనికి అనుకొని ఉన్న పార్కు స్థలం చుట్టూ జీవీఎంసీ ప్రహరీని నిర్మించింది. అందులో పిల్లలు ఆడుకునేందుకు ఎటువంటి ఆట పరికరాలు ఏర్పాటు చేయలేదు. దీంతో పార్కు స్థలం నిరుపయోగంగానే ఉంది. ★ ఇక్కడ ఏళ్లుగా శ్మశాన వాటిక సమస్య స్థానికులను వేధిస్తోంది. దాన్ని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు పలుమార్లు స్థానికులు జోనల్ కమిషనరుని కోరినా ఫలితం లేదు. ★ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు కాలనీ అభివృద్ధి పై దృష్టి సారించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జోన్ పరిధిలో ఏళ్ల క్రితం ఏర్పడిన కాలనీలు చాలా ఉన్నాయి. వాటిల్లో చాలా సమస్యలు దర్శనమిస్తున్నాయి. అన్ని కాలనీలను ప్రామాణికంగా తీసుకుని ఎక్కడ అత్యవసరమైన పనులు చేయాలో గుర్తించి నిధులు మంజూరు చేస్తాం. సింహపురికాలనీలో ప్రధానంగా కాలువల సమస్య ఉందని చెబుతున్నారు. వెంటనే పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం.

– ఎస్.శివాజీ, జోన్–6, జోనల్ కమిషనరు

కాలువ నిర్మించి..రక్షణ మరచి..!

పెందుర్తి కూడలి నుంచి సబ్బవరం వెళ్లే బస్సులు ఆగే బస్టాపు ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు నిర్మించిన కాలువ ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు కాలువ నిర్మించడమే కాకుండా దానిపై ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేయలేదు. దీంతో వ్యాపారులు దుకాణాల్లోకి రాకపోకలు సాగించేందుకు చెక్కలు, సిమెంటు పలకలు ఏర్పాటు చేసుకున్నారు. సాయంత్రం వేళ వృద్ధులు, బాలలు ఈ కాలువ దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి కాలువపై పలకలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.– పెందుర్తి, న్యూస్‌టుడే



అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించాలని డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న కుమారి

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుమారి, సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ అరుణ, జిల్లా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు నాగశేష మాట్లాడారు. నాలుగు నెలలుగా అంగన్వాడీలకు జీతాలు రాకపోవడంతో పాటు అమృతహస్తం బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు. ప్రతినిధులు అక్కమ్మ, రమణి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు అన్నారు. నీరు-చెట్టు పథకంలో భాగంగా రూ. 9 లక్షలు వెచ్చించి లంకెలపాలెం బాట చెరువులో పూడికతీత పనులకు, శ్రీరాంనగర్‌లో జీవీఎంసీ నిధులు రూ. 5 లక్షలతో సామాజిక భవనం, శ్రీరాంనగర్ ఎస్సీ కాలనీలో రూ. 10 లక్షలు వెచ్చించి సామాజిక భవనం నిర్మాణ పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. మరిడిమాంబకాలనీ కూడలిలో జీవీఎంసీ నిధులు రూ.లక్ష వెచ్చించి ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ప్రారంభించారు. జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచి జెర్రిపోతుల అప్పారావు, తెదేపా నేతలు రౌతు మూర్తి, కర్రి రామజోగినాయుడు, యర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, బొండా రమణ, గంజి రమణ తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి బోరును ప్రారంభిస్తున్న బండారు అప్పలనాయుడు

నల్లనయ్య పూజకు వేళాయె

వేపగుంట: కృష్ణాష్టమి సందర్భంగా 69వ వార్డు లక్ష్మీనరసింహనగర్‌లోని గోపీజనవల్లభ స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి స్వామికి పంచామృతాభిషేకం, 7 గంటలకు కృష్ణజననం పారాయణం, కృష్ణుని లాలిపాటల కార్యక్రమం, ప్రసాద వితరణ చేస్తారు. 15న ఉదయం 7గంటలకు స్వామికి పాలాభిషేకం, 8 గంటల నుంచి అలంకరణ, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. 9 గంటల నుంచి విష్ణు సహస్ర నామ పారాయణ, భక్తిపాటల కార్యక్రమం, స్వామి హారతి, సాయంత్రం 5 నుంచి ఉట్టి సంబరం, 6 గంటల నుంచి పిల్లల కృష్ణవేషధారణ పోటీలు, నృత్య ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

★ వేపగుంట సంపత్‌వినాయక ఆలయంలో, రవినగర్ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, కృష్ణానగర్ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలోని కృష్ణుని ఆలయంలోని, ప్రహ్లాదపురం శివాలయంలో, సాయిబాబా ఆలయంలో, సింహపురికాలనీ రామాలయంలో, శాంతివానిపాలెం ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



భరత్‌నగర్ రహదారిలోని శ్రీకృష్ణాలయంలో కృష్ణుడు

శ్రీకృష్ణమందిరంలో ఘనంగా కలశ స్థాపన

సబ్బవరం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని సబ్బవరం శ్రీకృష్ణమందిరంలో ఆదివారం రాత్రి కలశస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్దఎత్తున హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. పల్ల సన్యాసిరావు, కోన సోమేశ్వరరావు, పల్ల తాతారావు, కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

వినాయక చవితి పందిరిరాట ఉత్సవం



ఉత్సవంలో పాల్గొన్న బూంబాస్టిక్ బాయ్స్ సంఘం సభ్యులు

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట కూడలిలో బూంబాస్టిక్ బాయ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం వినాయక చవితి పందిరిరాట ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రసాదాన్ని పంచిపెట్టారు. నాయుడుతోట, కృష్ణానగర్, ప్రహ్లాదపురం, అప్పన్నపాలెం ప్రాంతాల్లో కూడా చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు యువ సంఘాలు సిద్ధమవుతున్నాయి. వినాయక చవితి వేడుకలు నిర్వహించేవారు తప్పకుండా పోలీసు, జీవీఎంసీ అనుమతులు తీసుకోవాలని ఆయా శాఖాధికారులు తెలియజేస్తున్నారు.

పెందుర్తి

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): జయ జానకి నాయక
శ్రీనరసింహ: నక్షత్రం
సుకన్య: నేనే రాజు నేనే మంత్రి
సౌజన్య: ఫిదా, శంకర: లై
సత్యం: గౌతమ్‌నంద
మౌర్య: జయ జానకి నాయక

గాజువాక సినిమాలు

కన్య: జయజానకి నాయక, శ్రీకన్య: ఫిదా, శ్రీకన్య హెవెన్: దర్శకుడు, లక్ష్మీకాంత్: నేనేరాజు నేనే మంత్రి, లక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి, విశేష్ : వాసుకి, మినీ మోహినీ: వైశాఖం, మోహినీ (35ఎంఎం): లై, మోహినీ (70ఎంఎం) : జయ జానకి నాయక

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: లై (మార్నింగ్ షో, ఫస్ట్ షో), జయ జానకి నాయక (మ్యాట్నీ, సెకెండ్ షో) స్క్రీన్ 2 : ఫిదా



సబ్బవరం మండలం వంగలి గ్రామానికి చెందిన పండూరి గాయత్రి (13) వారం రోజులుగా జ్వరంతో బాధ పడుతోంది. సబ్బవరంలోని ఓ ప్రైవేటు వైద్యుని వద్దకు తీసుకు వెళ్తే డెంగీ జ్వరమని నిర్ధరించారు. ఆయన సలహా మేరకు వెంటనే విశాఖ కేజీహెచ్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతోంది.

గ్రామానికి చెందిన సుంకరి శ్రీను జ్వరంతో బాధపడుతుండటంతో కుటుంబసభ్యులు ప్రయివేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. మలేరియా అని వైద్యులు చెప్పడంతో కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ శ్రీను చికిత్స పొందుతున్నాడు.

సుంకరి అప్పారావు జ్వరం బారిన పడటంతో సబ్బవరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. వైరల్ జ్వరమని వైద్యులు చెప్పారు. జ్వరం, కాళ్ల నొప్పులు, వంటి నొప్పలతో నడవలేక మంచం పట్టాడు. అతని కుమార్తె జ్యోతిక కూడా ఇదే లక్షణాలతో మంచంపై ఉంది.


జ్వరం కారణంగా మంచం పట్టిన తండ్రీ కూతురు సంకరి అప్పలరాజు, జ్యోతిక

- ప్రతి ఇంటా బాధితులు
- దిగజారిన పారిశుద్ధ్యం
- పట్టించుకోని పీహెచ్‌సీ, పంచాయతీ సిబ్బంది

వంగలిపై జ్వరాల పంజా..


జ్వరంతో బాధపడుతున్న ఎర్ర సోములు, అప్పలనర్సమ్మ

న్యూస్‌టుడే - సబ్బవరం

సబ్బవరం మండలం వంగలి గ్రామంలో రెండేళ్ల కిందట ప్రతి ఇల్లూ జ్వరంతో వణికి పోయింది. ప్రస్తుతం తిరిగి అదే పరిస్థితి ఉత్పన్నమైంది. గత పది రోజులుగా గ్రామంలో జ్వరాల తీవ్రత పెరిగిపోయి స్థానికులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వంగలి, చినవంగలి గ్రామాలను ఆదివారం 'న్యూస్‌టుడే' సందర్శించగా ప్రతి ఇంటా ఒకరిద్దరు బాధితులు కనిపించారు.

రెండు గ్రామాల్లో 30 నుంచి 35 మంది డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాల లక్షణాలతో బాధపడుతున్నారు. రోజుల తరబడి వ్యాధి తగ్గకపోవడంతో వైద్యం కోసం వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

అందుబాటులో లేని వైద్యం

వంగలి మారుమూల గ్రామం కావడంతో వైద్యం అందుబాటులో లేదు. ఈ గ్రామం గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వస్తుంది. ఇక్కడి నుంచి గుల్లేపల్లి సుమారు 10కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీంతో వీరు గ్రామానికి వచ్చిన ఆర్ఎంపీ వైద్యుడి వద్ద, సబ్బవరంలోని ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. కొందరు వైద్యులు వ్యాధిని త్వరగా నిర్ధరించి నగరంలోని కేజీహెచ్ వెళ్లాలని చెబుతున్నారు. కొందరు వైద్యులు రోగుల మీద ప్రయోగాలు చేసి వ్యాధి ముదిరిన తరువాత పెద్దాసుపత్రులకు వెళ్లమంటున్నారు.

జాడలేని వైద్య బృందం

గత 10రోజులుగా తాము జ్వరాల తీవ్రతతో వణికిపోతుంటే గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్య బృందం కనీసం ఇటువైపు కన్నెత్తి చూడలేదని వంగలి గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని అంటున్నారు. కాలువల్లో పూడిక తీయకపోవడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలకు కారణమవుతున్నాయని చెబుతున్నారు. సాయంత్రం ఆరు గంటలైతే వీధిలో 5నిమిషాలు నిలవలేకపోతున్నామని, దోమలు దాడిచేసి రక్తం పీల్చేస్తున్నాయని వాపోతున్నారు.

★ పెదవంగలి, చినవంగలి గ్రామాల మధ్యలో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని, పారిశుద్ధ్యం దారుణంగా ఉన్నా పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్, ఫినాయిల్ చల్లించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించడంతో పాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పర్యవేక్షకులను పంపిస్తాం

ప్రస్తుతం మేము ఎమ్మార్ టీకా కార్యక్రమంలో ఉన్నాం. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా ఇందులోనే నిమగ్నమై ఉన్నారు. సూపర్‌వైజరును గ్రామానికి పంపి సర్వే చేయిస్తాం. మంగళవారం నుంచి వైద్య సిబ్బందిని పంపిస్తాం. జ్వరాలతో బాధపడేవారు ప్రైవేటు ఆసుపత్రులకు బదులు నేరుగా గుల్లేపల్లి ఆసుపత్రికి వస్తే, ఇక్కడ అన్ని పరీక్షలు చేసి నయం చేస్తాం. డెంగీ వంటి జ్వరాలు ఇప్పటి వరకు మా పరిధిలో నమోదు కాలేదు. అలాంటి జ్వరాలు వస్తే కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి నయం చేయిస్తాం.

– పి.సుజాత, వైద్యురాలు, గుల్లేపల్లి పీహెచ్‌సీ


చిన వంగలిలో జ్వరం బారిన పడిన తల్లీకూతుళ్లు నీలం లక్ష్మి, దివ్య

సేవ, సామాజిక చైతన్యమే లక్ష్యం..

పెందుర్తి, న్యూస్‌టుడే: సమాజ సేవ, సామాజిక చైతన్యం ప్రధాన లక్ష్యంగా ఘంటాపథం సేవా సంస్థను నెలకొల్పినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా రామకృష్ణ తెలిపారు. ఆదివారం పెందుర్తి ప్రశాంతినగర్‌లో సంస్థను ప్రారంభించిన సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు ఒక వేదిక ఉంటే బాగుంటుందని పలువురు సూచించడంతో సంస్థను స్థాపించామన్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా వై.శేషు, ప్రధాన కార్యదర్శిగా నంద చైతన్య, కోశాధికారిగా శ్రీనివాస్ వ్యవహరిస్తారని రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కేవీఎస్ నరసింహం, నేబర్తి ఈశ్వరరావు, సీవీఆర్ నాయుడు, విష్ణు, బ్రహ్మన్న, తదితరులు పాల్గొన్నారు.









గ్రామాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు అన్నారు. సబ్బవరం మండలం ఆరిపాక శివారు పెదయాతపాలెం గ్రామంలో వెలుగు అధికారుల ఆధ్వర్యంలో 7.55 ఎకరాల్లో చేపట్టిన పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొక్కల సంరక్షణ కోసం ప్రభుత్వం మూడు సంవత్సరాల వరకు నిర్వహణ నిధులు ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆర్ఈసీఎస్ విద్యుత్ వినియోగదారులకు మంజూరు చేసిన ఎల్ఈడీ దీపాలను పంపిణీ చేశారు. వెలుగు ఏపీఎం బీవీ రమణ మాట్లాడుతూ సబ్బవరం మండలంలో రూ.59.75 ఎకరాల్లో పండ్ల తోటలు వేసేందుకు 73 మంది లబ్ధిదారులకు రూ.57.22 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ ఎస్వీవీ శంకరరావు, గ్రామ సర్పంచి శరగడం సాయి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


యాతపాలెంలో సామాజిక వనాల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బండారు అప్పలనాయుడు

నవరత్నాల సభను విజయవంతం చేయాలి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పెందుర్తి శాంతి కల్యాణమండపంలో ఈ నెల 21న నిర్వహించనున్న నవరత్నాల సభకు పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు తరలివచ్చి జయప్రదం చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదీప్‌రాజ్ అన్నారు. లంకెలపాలెంలో ఆదివారం 56వ వార్డుతో పాటు పరవాడ మండల పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరత్నాల పథకాలను కార్యకర్తలంతా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మోసపూరిత విధానాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ నేతలు పైలా శ్రీనివాసరావు, చుక్క రామునాయుడు, ఇల్లపు ప్రసాద్, పూర్ణానందశర్మ, బొద్దపు చిన్నారావు, పెదిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదీప్‌రాజ్

రోడ్డు ప్రమాదంలో భర్త దుర్మరణం: భార్యకు తీవ్రగాయాలు

అనకాపల్లి పట్టణం: పట్టణంలోని గొల్లపేట కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. సబ్బవరంలోని సాయికాలనీకి చెందిన జల్లి మణిరెడ్డి, ఇతని భార్య గోవిందమ్మ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కారు ఢీకొట్టి పరారైంది. స్టీలుసామాన్లు అమ్ముకుని జీవనోపాధి పొందే భార్యాభర్తలు ఇద్దరూ ఆదివారం అనకాపల్లి వచ్చి సబ్బవరం తిరుగు ప్రయాణమవ్వగా ఈ ప్రమాదం జరిగింది. మణిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, భార్య గోవిందమ్మకు గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వీరికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ప్రమాదంలో తండ్రి మృతి చెందగా, తల్లికి తీవ్ర గాయాలవ్వడంతో పిల్లలు రోదిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. ప్రమాదానికి కారణమైన కారుని ఆనందపురం వద్ద పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై ఆదినారాయణరెడ్డి తెలిపారు.


సంఘటనా స్థలం వద్ద వ్యక్తి మృతదేహం

CLASSIFIEDS

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

HEALTH CARE

AYURVEDIC

యోగఋషి స్వామిరామ్‌దేవ్‌గారు ఆశీర్వాదంతో పతంజలి చికిత్సాలయం డాబాగార్డెన్స్ BSNL ఆఫీసు ప్రక్కన అన్ని అసాధ్యమైన రోగాలకు ఉచిత చికిత్స. సం॥ ✆ 9701678961.

AUTOMOTIVE

VEHICLES WANTED

Wanted 2016/ 2017, Model Indica, Zest, D-Zire Vihicles for Monthly Basis 2000 K.M. (P.M) ✆ 7702011223/ 7794948145/ 7095766333

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 55042.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

సత్యదేవ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 01966.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో చార్జెస్).

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు & ఏరియాల వారీగా డీలర్లు కావలెను. www.mjracer.com ✆ 97044 43788/ 78938 89882.

స్వయంఉపాధి ఇంట్లోనే పేపర్‌ప్లేట్లు తయారు చేసే మిషన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం ఆయా తయారయినవి మేమే కొంటాం అగ్రిమెంట్ కలదు. జనని ఏజెన్సీ వైజాగ్ ✆ 8179333185 (నో చార్జెస్)

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 7794062711.

WANTED

Wanted Hotel with Restaurant for Long Lease in Visakhapatnam or Vizianagaram Contact: 0891-6666202 (10AM - 7PM only)

FOR SALE

Institute Highly reputed & Running Successfully for 20+ yrs. A/C Class rooms, Com. lab, with all infra-structure Old Gajuwaka ✆ 8015816044, 9886433122.

Good Running condition Net Center for Sale. Mainroad Opposite Srikanya Theatre Dondaparthy. Ph: 7794886880 / 7013515165.

EDUCATION

Inter Pass/Fail Join BBA, B.Com (Computer/ General) in our Degree College. Cont: Gandikota Business School, Dwarakanagar, Vizag. ✆ 9030023473.

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

DISTANCE EDUCATION

One Sitting (For Discontinued) ★ Any Degree, PG, B.Tech, M.Tech, MBA, MCA, Eligible to all Govt. Jobs. ✆ 99516 21120, 91334 36010.

HEALTH CARE

PHYSIOTHERAPY

పక్షవాతం, పార్కిన్‌సన్స్, Knee Replacement, Neck & Back Pain, L4, L5 Disc problem, Joint Pains మీ ఇంటివద్దకే అడ్వాన్స్‌డ్ ఫిజియోథెరపీ ట్రీట్‌మెంట్ చేయబడును. లలితా ఫిజియోథెరపీ, బీచ్‌రోడ్, VSP. Ph: 9246622299.

WEIGHT LOSS CENTERS

BP& డయాబెటిస్‌ల శాశ్వత పరిష్కారం కోసం & తక్షణ వెయిట్ లాస్ కోసం ఎదురు చూస్తున్నట్లైతే డైటీషియన్ భాస్కర శర్మ గారిని Watch bhaskara sharma Speech for BP & Diabitic Patients (Youtube) https://youtu.be/gh LNG Nivda 9666684295.

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

HOME NEEDS

PEST CONTROL

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

PEOPLE CARE

OLD AGE HOME

Elders Home Medical & 24 Hrs. Nursing Care Bedside Attenders & Home Care Service & Physiotheraphy. 8790449799, 9010392178.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122/ 9640751122.

జిల్లాపరిషత్ జం॥ దుర్గా ఓల్డ్‌ఏజ్‌హోమ్ నర్సింగ్ సర్వీస్, వృద్ధులకు, పక్షవాతం, మంచాన ఉన్నవారికి హోమ్‌లో సర్వీస్ మరియు మీ ఇంటికి కూడా పంపబడును. ✆ 9966649781.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

రూ. 18 లక్షలకే 2 బెడ్ రూమ్ Flat
935 Sft - కారు పార్కింగ్, జనరేటర్, కరెంట్, లిఫ్ట్, క్లబ్ హౌస్, పార్క్, స్విమ్మింగ్ పూల్ అన్ని సదుపాయంలతో
NH5, ANANDAPURAM Vishakapatnam
Registration Charges Extra
93 92 123 860

3 BHK Flat 1463 Sft. South Facing at Plot No.67, Doctors Colony, Seethammadhara. Ready to Occupy. Ph: 9866611179, 9640755318.

New 2BHK (E/F & N/F) Flats for Sale at Tagarapuvalasa @ 20L. Nr. Avanti College, Free Site Visit Avlble. 9494621818 / 9121003059.

3&2 BHK Deluxe Flats for Sale with 2 Lifts, 100% Vastu & All Amenities @ Last Bus Stop, P.M.Palem. Ph: 7993863745, 7997633456.

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

రాజమండ్రిలో 2BHK 16 లక్షలు, విజయవాడలో 2BHK 25 లక్షలు. గేటెడ్ కమ్యూనిటీ 80% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Cont: కోటేశ్వరరావు. సెల్: 93949 99945.

HOUSE FOR SALE

L.G. Polymers Gopalapatnam 175 Sq.Yds. 3 Floors New Building for Sale (No Brokers) ✆ 9912883788, 9348388699.

పెందుర్తి జం॥ LIC కాలనీలో 133చ॥గ॥ W/F క్రొత్త డూప్లెక్స్ ఇల్లు - 3 BHK అమ్మకం. రెడీ టు ఆక్యుపే. లోన్ సౌకర్యం. ✆ 8328653331.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా ఉలవపాడు దగ్గర 5 1/2 య మామిడి తోట మరియు కనిగిరి దగ్గర 40 య 'Z' బ్లాక్ గ్రానైట్ పొలం కలదు. సంప్ర: 9490226884, 9063940577.

PLOT FOR SALE

5.35 Lacs VUDA Approved Plots (80' Road Facing) At Gandigundam. Just 2 Km To Pendurthi - Anandapuram Highway. Free Site Visit Call: 8639273289

FOR SALE
Autonagar 5900 Sq. yards 80 feet road facing general Plot No.6. Suitable for any Industry / Steel yard / Ware House / Processing Centers.
Call : 9440048669

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99493 73454.

ఒంగోలు దక్షిణ జాతీయ రహదారి ప్రక్కన సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలో పోస్టల్ కాలనీలో 36 గదులు లేక 6 సెంట్ల ప్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 9491701607, 8500617180.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్యుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి సబ్బవరం వెళ్లే 100 అ॥ రోడ్డుని ఆనుకొని గొల్లలపాలెం వద్ద గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో VUDA ప్లాట్స్ కలవు. 9154146234, 8498813456.

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y'జం॥ రామనారాయణకు దగ్గర్లో & ఐనాడ జం॥ NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో. ✆ 9246644499.

100 గజాలు రూ॥ 3,80,000లు మెయిన్ రోడ్డుకి ఆనుకొని సబ్బవరం మరియు అనకాపల్లిల్లో అతి తక్కువ ధరలో ఇళ్ళ స్థలాలు కలవు. ✆ 8143172737.

తగరపువలస – విజయనగరం NH-43 హైవే ఫేసింగ్, లెండి కాలేజ్ దగ్గరలో ఉడా లే-అవుట్ L.P. No: 18/2016 ఓపెన్ ప్లాట్లు అమ్మకం. చ॥గ॥ 8,900/- ✆ 7396535079, 7386035164.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

300 చ॥గ॥లు స్థలము కూర్మన్నపాలెం మాతృశ్రీ కోపరేటివ్ సొసైటీ లేఅవుట్‌లో ఫేజ్ III యూనిట్ నెం॥ 68 అమ్మకమునకు కలదు. ✆ 9704923334.

ఫ్లాష్!! ఫ్లాష్!! రూ. 2 లక్షలకే 100 గ॥లు అనకాపల్లికి 7 KM గంధవరం వద్ద 33' & 25' రోడ్స్‌తో ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్స్ & 6 లేన్స్ హైవేకి 3 KM కోడూరులో @ 2500/- నో బార్గెన్. 8099300999.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్స్ సంప్ర॥ ✆ 8309198502.

6 నుండి 7 సం॥ గల టేకు చెట్లతో అనకాపల్లి - చోడవరం 200 అడుగుల రోడ్‌ని ఆనుకొని మామిడిపాలెం సమీపంలో 120 గ॥ ప్లాట్స్ కలవు. ✆ 9959681719.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

150 Sq.Yds. ప్లాట్ నెం. 10 సౌత్/ఈస్ట్/వెస్ట్ 45 నార్త్ సౌత్ 30 భూమాత రియల్ ఎస్టేట్ బృందావనం ఫేజ్-3, జొన్నాడ విలేజ్ విజయనగరం హైవే. Ph: 9052849572, 9290103559.

LEASE

For Lease/ Full or Part 16200 SFt Warehouse/ C & F/ Packaging/ Fishing Logistics/ Industry Space & Corrigated Box Manufacturing Unit for Sale at Autonagar, Gajuwaka, Vizag. ✆ 9133944583.

LEASE / RENT

360 Sqyds Indp. Bungalow 2 Carparking fully Furnished, asper Vastu Nr. Subbalaxmi Kalyanamantapam, Rly New Colony, suitable for Office cum Residence. ✆ 9866173879 / 8985367855.

WANTED

RJd-I&P.R వైజాగ్ వారికి కార్యాలయం కొరకు RTC కాంప్లెక్స్‌కు 4KM పరిధిలో పార్కింగ్‌తో 3BHK భవనం అద్దెకు కావలెను. ✆ 0891-2746640.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

దిలీప్ 9849404847 మీ TV రిపేరా? మీ ఇంటివద్దనే రిపేరు Ex. Enggచే అన్ని కంపెనీల TV, LED, LCD, A.C వాషింగ్‌మెషిన్స్, ఫ్రిజ్ 1 గం॥ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs. వారంటీ చార్జి 49/-.

మీ కలర్ TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఒవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిజ్స్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్. ✆ 9640625140.

TO-LET

2BHK - 24Hr. Water Car Parking 1st Floor Independent House Seethammadhara NRI to SFS School Rd. Call: 9866301250.

COMMERCIAL

Commercial Shop/Office/ Godown in G-Floor, 1st Floor 1400 Sft. (Each Floor) Lalithanagar, Akkayyapalem. ✆ 9246679088, 9246676722.

JOBS

Medical Coding Medlines Provides Training with 100% Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

Wanted Female Telecallers for Idea Postpaid Sales Salary 6000 & Incentives Earn upto 13000/- ✆ 9000162577.

Wanted P.S. Teacher (Phy) (Chem) 8th to 10th FT/PT good Salary Wonworld School, Lawsonsbay colony VSP Cell: 9392001001.

Paradise Food Court Pvt Ltd., Vizag Looking for Staff Captains, Stewards, Cooks, Asst. Cook (Indian, Tandoor, Chinese & Pantry) Walkin's From 12 to 15th Aug 2017 ✆ 9676301188

Sree Satyanarayana Spinning Mills Ltd. Tanuku. Needs M.Com With 15/20/25 Yrs. Experience as A.O/ A.M/ G.M (F & A). sssmills.tanuku@gmail.com

Wanted P/T Teachers to Teach Biology, Full Time to Teach Classes 1,2,3 Tutors (4PM - 7 PM) Sreenidhi E.M.School, Allipuram ✆ 9703822480.

Wanted for a reputed Company in Vizag (1) Accounts Manager 5 yrs Exp (2) Accounts Assistant & Sales Executive 2 years. Exp. Send resume to mahesh@shantiautomotives.com, ganeshagrawal239@gmail.com.

Wanted Lecturers with M.B.A./ M.Sc/ B.Sc (Home Science) Qualifcation to work at Sagarnagar Vizag ✆ 9550784498, Apply to rkvizag9@gmail.com.

Need Telecallers 7000/- & Boys for Office work with Bike (Pickup & Delivery) 10,000/- Salary + TA Near: Ramatalkies. ✆ 9059392379.

JCB Dealer of Odisha required the (1) Service Manager (2) Service Engineer (3) Parts Manager (4) Parts Executive Exp: 2 yrs. Mail: mahesh@shantiautomotives.com ganeshagrawal239@gmail.com

Wanted Telecallers and Marketing People for a reputed Company in Gajuwaka. Contact: 9246647336.

Wanted Female Data Entry Operators with speed 35WPM and above. Pavani Info Solutions, Seethammadhara. ✆ 9491342963.

Accountant W/Tally, Telecallers with Inter/ Degree, Skills in Spoken Eng/ H/T & Outbound Calling/ Computers. Call: 9121021711.

Grow సంస్థవారు దివ్యాంగులకు జాబ్స్ స్కిల్స్ నందు శిక్షణ ఇచ్చి గౌరవ వేతనంతో కూడిన జాబ్స్ కల్పిస్తాం అని భరోసా ఇస్తున్నాం. Muralinagar, వైజాగ్ Ph: 9177758751.

Hyd 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 12,000 - 16,000 రూం + భోజనం ఫ్రీ. చదువు లేకున్నా ✆ 9133033175/ 8885200700.

Better Skills & Better Jobs: Tired of wasting your time and money to find the right Job? Join grow program and get assured jobs in reputed companies with in short time call 9948775553 or Rigister at www.grow.org.in

BS now in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన (M/F) కావలెను. జీతం/ కమీషన్, గృహిణులు మరియు రిటైర్డ్ ఉద్యోగులకు అవకాశం. Ph: 9912540004, 8096189189.

పర్మినెంట్ & టెంపరరీగా ఆంధ్రా గ్రూప్ కంపెనీ బ్రాంచ్‌లలో 135 జాబ్స్ కలవు Q: 10th - డిగ్రీ P/F, 26 ఏళ్లోపు M/Fకు అవకాశం. రూం ఫ్రీ ✆ 8106607021.

సెక్యూరిటీ గార్డు: 8 పాస్, ఎత్తు 45 సం॥లోపు వారు తగరపువలసలో పనిచేయుటకు కావలెను. ✆ 9052091872.

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

18 సం॥రాల నుండి 40 సం॥రాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో వైజాగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సం॥ 9505056509, 7995057636.

కాలేజ్ బస్సులు నడుపుటకు హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి: 9642259999, 9951562722.

Kumar Shirt's లో పనిచేయుటకు అనుభవం ఉన్న/ లేకున్న సేల్స్ బోయ్స్ & సేల్స్ గర్ల్స్ వెంటనే కావలెను. మంచి జీతం, జగదాంబ జం॥, విశాఖ. ✆ 9849234350.

ప్రముఖసంస్థలో పనిచేయుటకు మేనేజర్స్, టెలికాలర్స్ మరియు లీడర్స్ ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. స్త్రీ/పురుష అభ్యర్థులు సంప్రదించవచ్చును. ✆ 9493640600, 9493640700.

సంపాదనే ధ్యేయంగా కృషి పట్టుదలతో మీకు నచ్చిన చోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు కావలెను. నెలకు 20 వేల నుండి 50 వేల వరకు సంపాదన అవకాశం పార్ట్ / ఫుల్ టైం 7095817777.

Wanted Accountants: రియల్ ఎస్టేట్ రంగంలోనే సంచలనం సృష్టిస్తూ రాజమండ్రి - విజయవాడలలో అనేక వెంచర్లు, అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న రాకీ అవెన్యూస్‌లో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం మరియు అర్హత గల 1) సీనియర్ అకౌంట్స్ మేనేజర్-1, 2) మేనేజర్ అకౌంట్స్-1, 3) అకౌంటెంట్స్-2, 4) అసిస్టెంట్ అకౌంటెంట్స్-2 కావలెను. మంచి జీతం. సెల్: 77025 95588, 77029 15577.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

శ్రీరామ్ గ్రూప్‌లో పార్ట్‌టైం పనిచేయుటకు రిటైర్డ్ మెన్స్/ గృహిణులు/ బిజినెస్‌మెన్స్/ ఉద్యోగస్థులు etc., Male/ Females కావలెను. శాలరీ: 5000/- + కమీషన్స్ + ఇన్‌సెంటివ్స్ + ఫారన్‌ట్రిప్స్ + గిఫ్ట్స్. వివరముల కొరకు సెల్: 9297300506 / 9866501949 సంప్రదించవలెను.

శ్రీరామ్ చిట్స్, తగరపువలస, తాళ్ళపాలెం, చినవాల్తేరు బ్రాంచిలకు మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన "ఇన్‌ఛార్జ్"లు కావలెను. Qlf: ఇంటర్, వయస్సు 30 సం॥ పైబడిన, టూవీలర్ మస్ట్, శాలరీ: 12వేలు + ఇన్‌సెంటివ్స్. ఇంటర్వ్యూ తేది: 14-08-2017. Cont: శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లి., (Z.O) ఫస్ట్ ఫ్లోర్, మోర్ ఎదురు, మహరాణిపేట ✆ 9297300506 / 9866501949.

Apollo Med skills (ఆరిలోవ) ద్వారా ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు Dialysis Cardiac Care, OT కోర్సులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ✆ 9030355699 / 9030355799.

FACULTY / TEACHERS

Receptionist Cum Telecallers & Faculty for General Studies, Arithmatic, Reasoning, English, Marketing Exe., ✆ 9533815558, 8297874135.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ నెం కలిగిన డ్రైవర్స్ కావలెను. 24 గం॥ డ్యూటీ, 24 గం॥ రెస్ట్, జీతం: 24 గం॥ డ్యూటీ - రో॥ 800/- ESI + P.F కలదు. ✆ 7702011223/ 7794948145/ 7095766333

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్స్ కావలెను. RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలకు. వయస్సు:- 25-45. జీతం:- 8,000-10,000/- ✆ 0891-6581582/ 9849959220/ 8919438353.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కళాంజలిలో ఆధునిక వస్త్రశ్రేణి



కళాంజలిలో మగువల మనసు దోచే ఆధునిక వస్త్ర శ్రేణి కొలువుదీరింది. ఈ తరం అమ్మాయిలు మెచ్చే విధంగా.. ఏ సందర్భంలోనైనా ధరించేందుకు తగ్గట్టుగా సరికొత్త డిజైన్లు వచ్చాయి. – ఈనాడు, హైదరాబాద్

దర్యాప్తులో నిబంధనల ఉల్లంఘన

(మొదటి పేజీ తరువాయి) పంపడంతోపాటు సాక్షాత్తూ ఆమె సోదరికి కూడా ఏమాత్రం సంకోచం లేకుండా వాట్సప్‌లో పంపడంతో విద్యార్థులు తీవ్ర విస్మయానికి గురయ్యారు. సభ్య సమాజం తలదించుకునేలా చేయడంతో ఆమె హతాశురాలైంది. బాధితురాలు న్యాయశాస్త్ర విద్యార్థిని కావడం, ఆమె సోదరి కూడా న్యాయ శాస్త్ర విద్యార్థినే కావడంతో ధైర్యాన్ని కూడగట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు జరిగినట్లుగా మరో మహిళకు అవమానం జరగకూడదన్న ఉద్దేశంతో వారు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈనెల 11వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఫిర్యాదు ఇస్తే వెంటనే స్పందించలేదు. ఏ నెంబర్ నుంచి వాట్సప్ సందేశం వచ్చింది? అది ఎవరిది అన్న విషయాలు నిర్ధరించుకోవడం పోలీసులకు పెద్ద విషయమేం కాదు. అయినా తగిన చర్యలు తీసుకోలేదు. పైపెచ్చు అతడు చేసిన తప్పిదం చిన్నదన్నట్లు అతనికే ఫోన్ చేసి స్టేషన్‌కు రమ్మనడం మరో విడ్డూరం. ఆ తరువాత కేసు నమోదు చేయకుండా తాత్సారం చేసి 11వ తేదీ రాత్రి సుమారు 10.30 గంటలకు ఎంవీపీ పోలీసులు స్టేషన్‌కు రమ్మని ఆదేశించడం మరో విస్మయకర పరిణామం. ఉదయం మొత్తం ఏమీ చేయకుండా రాత్రి 10.30గంటలకు స్టేషన్‌కు రమ్మని పట్టుబడడంతో బాధితురాలి తరపు వారు నేరుగా డీసీపీ ఫకీరప్పకు ఫోన్ చేసి ఎంవీపీ పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. దీంతో రాత్రి పదకొండు గంటల సమయంలో ఎస్.ఐ. బాధితురాలి ఇంటి వద్దకు మరో కానిస్టేబుల్‌తో కలిసి వెళ్లారు. ఇంటికి వచ్చిన వారు మళ్లీ బాధితురాలిని ఆ సమయంలో పోలీసు స్టేషన్‌కు రమ్మని తెలపడంతో వారు విస్మయానికి గురయ్యారు. ఉదయం నుంచి మాట్లాడకుండా రాత్రి 11గంటల తరువాత స్టేషన్‌కు రమ్మని పిలవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించడంతో వారు వెనుదిరిగారు. అయితే అదే విషయాన్ని వారు మళ్లీ డీసీపీకి వివరించడంతో ఏమి అనుకున్నారో ఏమో అదే రోజు రాత్రి 12.15 గంటలకు కేసు నమోదు చేశారు. మరుసటి రోజు ఉదయం స్టేషన్‌కు వెళ్తే సి.ఐ. ఫొటోలు చూపించమని అడగడంతో బాధితురాలి సోదరి అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా పోలీసులకు మాత్రమే చూపిస్తామని చెప్పి వారికి చూపించారు. మహిళా కానిస్టేబుళ్లు కూడా మార్ఫింగ్ చేసినట్లు అసభ్య దృశ్యాలు ఫొటోల్లో ఉన్నాయని చెప్పినప్పటికీ ఆయన ఫొటోలు ఇవ్వాల్సిందేనని అడగడంతో బాధితులు మళ్లీ డీసీపీకి ఫిర్యాదు చేశారు. కనీసం చెప్పుకోవడానికి సైతం ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని వివరించి, సి.ఐ.కి తాము ఫొటోలు చూపించలేమని మహిళా అధికారికి కేసును అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు ఇచ్చిన సమయం నుంచి ఎంవీపీ పోలీసుల తీరు నిందితుడికి అనుకూలంగానే ఉందని, తీవ్రమైన కేసును కూడా అత్యంత సాధారణ కేసుల్లానే భావించి మాట్లాడుతుండడం, బాధితురాలిదే తప్పన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిందితుడ్ని అరెస్ట్ చేయకుండా అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వెతుకుతున్నారని వాపోయారు. దీంతో డీసీపీ-1 ఫకీరప్ప ఏమనుకున్నారో? ఏమో? కేసును హార్బర్ సి.ఐ. బంగారుపాపకు బదలాయించారు. దీంతో బాధితులు ఆదివారం హార్బర్ స్టేషన్‌కు వెళ్లి సి.ఐ. బంగారుపాప జరిగిన ఉదంతం మొత్తాన్ని వివరించారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలను పలువురికి వాట్సప్‌లలో పంపడమే కాక మరింత మందికి పంపకుండా ఉండాలంటే ఏకంగా రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండు చేసినట్లు కూడా బాధితులు వాపోయారు. గతంలో కూడా ఒకసారి మార్ఫింగ్ చేసిన ఫొటోలు ఉన్నాయని బ్లాక్‌మెయిల్ చేస్తే పంపవద్దని వేడుకున్నామని పేర్కొన్నారు. వాస్తవానికి అతని ఫోన్ నెంబరు నుంచి ఎలాంటి సమాచారం రాకుండా ఉండేలా అతని ఫోన్ నెంబరును బ్లాక్ చేశామని అయితే ఇతరులకు వాట్సప్‌లలో ఫొటోలు పంపడంతో తాము బ్లాక్ చేసిన నెంబరును అన్‌బ్లాక్ చేయగా తన సోదరి ఫోన్‌కు కూడా అసభ్య చిత్రాలు వచ్చినట్లు తెలిసిందన్నారు. కళాశాలలో చాలా మందికి ఆయా అసభ్య చిత్రాలను పంపినట్లు మిత్రుల ద్వారా తెలిసిందని ఆమె పోలీసుల ముందు కంటతడి పెట్టారు.

మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు: తన ఫొటోల్ని మార్ఫింగ్ చేసి పలువురికి పంపిన ఉదంతాన్ని బాధితురాలు మానవ హక్కుల కమిషన్‌కు కూడా శనివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే కనీసం రసీదు కూడా ఇవ్వలేదని, ప్రాథమిక సాక్ష్యాలు చూపినప్పటికీ ఎఫ్.ఐ.ఆర్. కూడా వెంటనే నమోదు చేయడంలో తాత్సారం చేశారని పేర్కొన్నారు.

ఇద్దరు పోలీస్ అధికారులకు ఐపీఎమ్ పతకాలు

విశాఖపట్నం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అందించే ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎమ్) ఇద్దరు అధికారులను ఈ ఏడాది వరించింది. ఈనెల 15న తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగే వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వీటిని అందుకోనున్నారు. ఎస్బీఎక్స్ విభాగంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న అన్నాబత్తుల వెంకటరావు, ఇంకొకరు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం డీఎస్పీ రెడ్డి శ్రీనివాస్ పతకాలకు ఎంపికయ్యారు. వీరిద్దరినీ ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



రెడ్డి శ్రీనివాస్ : 1991లో ఎస్ఐగా పోలీస్‌శాఖలో చేరారు. తన ప్రతిభా పాటవాలతో అంచెలంచెలుగా ఎదిగారు. తన సర్వీసులో ఇప్పటివరకు 230 నగదు రివార్డులు, 12 ప్రతిభా పత్రాలను కలెక్టర్ నుంచి పొందారు. డీజీపీ నుంచి 18 ప్రశంసా పత్రాలు పొందారు. 2011లోనే తన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం సేవా పతకాన్ని ఇచ్చింది. పోలీస్ అధికారిగానే కాకుండా జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా గుర్తింపు పొందారు. 2014లో ఆల్ ఇండియా పోలీస్ ఛాంపియన్ షిప్ బ్యాడ్మింటన్‌లో విజయం సాధించారు. ఎమ్‌బీఏ, ఎమ్ఏబీఎల్ వంటి ఉన్నత చదువులతోపాటు పోలీసుశాఖకు చెందిన సబ్జెక్టుల్లో పార్ట్‌టైంగా పీహెచ్‌డీ చేస్తున్నారు.



అన్నాబత్తుల వెంకటరావు: 1984లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఈశాఖలో చేరారు. 2004లో కఠిన సేవా పతకం, 2014లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో (ఐఏసీపీ) ఇంటర్నేషనల్ అవార్డును ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడాలో అందుకున్నారు. 2015లో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. తాజాగా ఈ ఏడాది ఐపీఎమ్‌కు ఎంపికై తన ప్రతిభను మారోసారి చాటారు. తన సర్వీసులో ఇప్పటివరకు 285 నగదు రివార్డులు, అయిదు మెరిటోరియస్ సర్వీస్ ఎంట్రీలు, 125 గుడ్ సర్వీస్ ఎంట్రీలు, 72 ప్రశంసా పత్రాలను ఉన్నతాధికారుల నుంచి పొందారు.







చిన్నారుల ముస్తాబు

కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరిస్తున్నారు. ఆదివారం నగరంలో ఇలా ముస్తాబై నవ్వులు చిందిస్తున్న చిన్నారులు వీరే.



రాజస్థానీ బృంద నృత్యం

ఉక్కు కర్మాగారంలో సాంస్కృతిక భారతం

ఉక్కునగరం: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) ఆధ్వర్యంలో ఉక్కునగరంలో జరుగుతున్న రెండు రోజుల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఏడు రాష్ట్రాలకు చెందిన కళాకారులు, స్థానిక పాఠశాలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అసోం, పశ్చిమబంగ, మణిపురి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో ఆహుతులను సమ్మోహితులను చేశారు. నృత్యాలలో భారతీయ పండగలు, దేవాలయాల వద్ద జరిగే జాతర నృత్యాలు, మన ఇతిహాసాల్లోని ఘట్టాలతో కూడిన అంశాలను ప్రదర్శించారు. బెంగాల్ నుంచి వచ్చిన కళాకారులు తీర్చిదిద్దిన పాంచాలీ బెనర్జీ నృత్య బృందం దేశంలో అనేక రాష్ట్రాలలో తమ ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. అసోం నృత్య కళాకారులు ఛత్తీస్‌గఢ్‌లో నృత్యంలో రీసెర్చ్ స్కాలర్స్‌గా ఉన్నారు. వీరంతా వేదికపై చేస్తున్న నృత్యాన్ని ఆహుతులంతా తిలకించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.



జయజయహే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నృత్య ప్రదర్శన



మణిపురి నృత్యం

అర్జీలు... 14 కేటగిరీలు

(మొదటి పేజీ తరువాయి) తొలగించాలని 79 ఫిర్యాదులు, వెబ్‌ల్యాండ్‌లో తప్పిదాలను సరిచేయాలని, తొలగించాలని 279 అర్జీలు వచ్చాయి. పట్టాదార్ పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్స్, మ్యుటేషన్లకు సంబంధించి 124, సర్వే సంబంధిత అంశాలపై 138, ప్రభుత్వ భూములు అమ్మకాలు/ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించి 402, నకిలీ డాక్యుమెంట్ల సహాయంతో బహుళ రిజిస్ట్రేషన్లు చేసినవిగా 98, భూ సేకరణ సమయంలో అనర్హులకు చెల్లింపులు జరిపారని 38, మార్కెట్ విలువ ఆధారంగా భూములు కేటాయించారని రెండు, ప్రైవేటు భూ రికార్డుల తారుమారుకు సంబంధించి 196, ప్రభుత్వ భూముల రికార్డుల తారుమారుపై 120, కుటుంబ భూ వివాదాలపై 23, ఇనాం/ఎస్టేట్ చట్టాలకు సంబంధించి 71, ఇతర అంశాలపై 355 అర్జీలు అందాయి. ఆయా అర్జీలపై విచారణ ప్రక్రియను సిట్‌తో పాటు రెవెన్యూ యంత్రాంగం చేపట్టింది.

సీఆర్‌డీఏ అధికారికి ప్రశ్నావళి?: సీఆర్‌డీఏలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తోన్న పూర్వపు తహసిల్దార్‌కు సిట్ ఇటీవల ప్రశ్నావళి పంపి సమాచారాన్ని ఆరా తీసినట్లు తెలిసింది. ఆయన గతంలో గ్రామీణ తహసిల్దార్‌గా పనిచేసిన సమయంలో కొన్ని ఎన్‌వోలు జారీ అయ్యాయి. ఆయా ఎన్‌వోసీల సమాచారాన్ని ఆ అధికారి నుంచి సిట్ ఆరా తీసినట్లు తెలిసింది. మరోవైపు ఆర్డీవో స్థాయి అధికారితో పాటు గతంలో తహసిల్దార్లుగా పనిచేసి ప్రస్తుతం ఎస్‌డీసీలుగా కొనసాగుతున్న అధికారులు, మాజీ తహసిల్దార్లు, ప్రస్తుత తహసిల్దారులు ఇలా అనుమనాలున్న ప్రతీ ఒక్కర్నీ విచారణకు సిట్ పిలుస్తోంది. రోజురోజుకీ సమస్య జటిలం కావడం, రానున్న రోజుల్లో మరిన్ని కేసులు నమోదుచేయడానికి రంగం సిద్ధమవుతున్న తరుణంలో రెవెన్యూ ఉద్యోగుల్లో దడపట్టుకుంది. ప్రతీ అంశాన్ని సిట్ కూలంకుషంగా ఆరా తీస్తోంది. ప్రైవేటు వ్యక్తుల పాత్రపై ఆరా తీస్తూ వారిపైనా కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్న తరుణంలో ఉద్యోగ వర్గాల్లో గుబులు రేగుతోంది.


పాతకాలం నాటివి తిరగేస్తే ఎలా?: సిట్ దర్యాప్తు నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగుల్లో అంతర్మథనం మొదలైంది. 25-30ఏళ్ల క్రితం జరిగిన భూ లావాదేవీలకు సంబంధించిన అంశాలను సైతం సిట్ తవ్వితీస్తోంది. అప్పట్లో తహసిల్దార్లగా ఎవరు పని చేశారు? ఇతర సిబ్బంది వివరాలపై కూడా కూపీ లాగుతోంది. అంతేకాకుండా నాటి రికార్డులను సైతం తేవాలని తహసిల్దార్ కార్యాలయాలను ఆదేశిస్తోంది. దీంతో అప్పుడెప్పుడో జరిగిన ఘటనలకు తామెలా బాధ్యత వహిస్తామని రెవెన్యూ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. సిట్ దర్యాప్తు నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులను ఇటీవల నగరానికి వచ్చిన ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. దస్త్రాల తారుమారుకు సంబంధించిన అంశాలపై సిట్ ఏర్పాటు చేస్తే ఎప్పుడో పూర్వకాలంలో జరిగిన అంశాలను ఆరా తీయడం, నాటి కాలంలో పనిచేసిన వారి వివరాలతో పాటు రికార్డులను తేవాలనడం వల్ల పని భారం పెరుగుతోందని, అంతేకాకుండా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. సిట్ విచారణ నేపథ్యంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో ప్రస్తావించిన అంశాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలను సీసీఎల్ఏ అనిల్ చంద్రపునీఠాతో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు చర్చించినట్లు సమాచారం.

పుష్ప సోయగం...



సీతమ్మధార ప్రాంతంలో విద్యుత్తు కార్యాలయం సమీపంలో రహదారికి ఇరువైపులా ఉన్న పచ్చని వృక్షాలు ఎర్రనిపూలతో బాటసారులకు స్వాగతం పలుకుతున్నాయి. ఆ చెట్ల నీడన వెళితే ఆ ఆనందమే వేరు.

గా ల్లో సే భ ద్ర త..





మధురవాడ జాతీయ రహదారిలో మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాలకు ఓ కార్మికుడు ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకుండానే రంగులు వేస్తున్నాడు. ఇది ప్రమాదమని తెలిసినా జీవన భృతికోసం ఇలాంటి వి తప్పవని చెబుతున్నాడు.



ఆహ్లాదం.. ఆనందం..

ముప్పవానిపాలెంలో ఓ చిరు వ్యాపారి అక్వేరియం చేపలను ఇలా కవర్లలో పెట్టి చెట్టుకు వేలాడదీసి పలువురు కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాడు. - చిత్రాలు: నాయుడు, ఈనాడు


ఆక్రమణల చెర

కుచించుకుపోతున్న గ్రీన్‌బెల్ట్

న్యూస్‌టుడే - తాటిచెట్లపాలెం, మాధవధార



శాంతిపురం వద్ద గ్రీన్‌బెల్ట్‌లో దుకాణాలు



'ఈనాడు' కథనంతో కదలిక

కప్పరాడ జాతీయ రహదారి ప్రాంతంలోని గ్రీన్‌బెల్ట్‌లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం ఇంకా కొనసాగుతోంది. గత వారం రోజులుగా జీవీఎంసీ అధికారులు ఇక్కడ ఆక్రమణలను తొలగిస్తున్నా ఇది ఇంకా పూర్తికాలేదు. 35వ వార్డులోని జోగారావునగర్, కప్పరాడ ప్రాంతాల్లో గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను వారం రోజుల క్రితం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసు బందోబస్తుతో వచ్చి తొలగించిన విషయం తెలిసిందే. 'ఈనాడు'లో ఇటీవల జాతీయ రహదారి ప్రాంతంలోని గ్రీన్‌బెల్ట్ ప్రాంతం ఆక్రమణలపై ప్రచురించిన వార్తకు జీవీఎంసీ అధికారులు స్పందించి, ఎక్కువగా దురాక్రమణకు గురైన కప్పరాడ, జోగారావు నగర్ ప్రాంతాల్లోని గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించారు. ఆక్రమణల్ని తొలగిస్తున్న సమయంలో స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించి, హైవేలో ఆందోళన చేపట్టినా జీవీఎంసీ అధికారులు ఏ మాత్రం బెదరకుండా, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఆక్రమణలను తొలగిస్తున్నారు.



మొక్కకు ప్రాణగండం!

సీఎం ఆదేశాలతో...

హుద్‌హుద్ తుపాన్ సమయంలో నగరంలో తొంభై శాతం పచ్చదనం దెబ్బతింది. ఆ సమయంలో నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యుద్ధ ప్రతిపాదికన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి ఆరు నెలల్లోనే నగరాన్ని పచ్చతోరణంలా ఆకర్షణీయంగా మలచాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రోడ్లతో పాటు ముఖ్యమైన జాతీయ రహదారి గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ఉద్యానవనంలా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సి.ఎం. ఆదేశించడంతో అధికార యంత్రాంగం పచ్చదనం పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. చెన్నైకు చెందిన ఓ ప్రముఖ కన్సల్టెన్సీ సహకారంతో డీపీఆర్ రూపొందించి జాతీయ రహదారిపై పచ్చదనాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. తొలిదశలో గ్రీన్‌బెల్ట్ మధ్యలో ఉండే డివైడర్లను రకరకాల పూలమొక్కలు, ల్యాండ్ స్కేపింగ్‌లతో నందనవనంగా మలిచారు. ఇప్పుడు డివైడర్లపై జీవీఎంసీ దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగానే హైవే ఇరువైపులా ఉన్న గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం చురుకుగా సాగుతున్నా, కొన్ని ప్రాంతాల్లో గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించేసి నిర్మించిన కట్టడాల వల్ల గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది.



పంజాబుహోటల్ కూడలి వద్ద గ్రీన్‌బెల్ట్‌లో చేపల మార్కెట్ నిర్వహిస్తున్న దృశ్యం

నగర పౌరుల ఆరోగ్య రక్షణకు జాతీయ రహదారి పొడవునా ఏర్పాటైన గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని మనమే చిదిమేస్తున్నాం. మన స్వార్థానికి ఆక్రమించేసుకోవడంతో ఉద్దేశించిన లక్ష్యం నీరుగారుతోంది. కాలుష్యాన్ని హరించే మొక్కల్ని నాశనం చేసి నిర్మాణాలు చేపడుతుండటంతో మన గోతిని మనమే తవ్వుకుంటున్నాం. నగరంలో నాలుగు రోడ్లతో విస్తరించిన జాతీయ రహదారిపై ఆకర్షణీయమైన మొక్కలతో రూపొందించిన డివైడర్లు, గ్రీన్‌బెల్ట్ ప్రాంతమే ప్రధాన ఆకర్షణ. దీన్లోని ఆక్రమణల్ని, జీవీఎంసీ వారం రోజులుగా తొలగిస్తోంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈ తొలగింపు చర్యలు జరగాలన్నది నగర పౌరుల మాట. అధికార యంత్రాంగమూ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని తూతూమంత్రంగా చేపట్టకుండా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.

గ్రీన్‌బెల్ట్ నాశనం

నగరంలో సత్యం కూడలి నుంచి ఎన్.ఎ.డి. వరకు జాతీయ రహదారికి ఇరువైపులా గ్రీన్‌బెల్ట్ ప్రాంతం ఉంది. సత్యంకూడలి వద్ద గ్రీన్‌బెల్ట్ ప్రాంతం బాగా కుదించుకు పోవడంతో ఇక్కడ ఆశించిన స్థాయిలో పచ్చదనాన్ని పెంపొందించలేకపోయారు. ఆ తర్వాత గురుద్వారా, అక్కయ్యపాలెం, సాలగ్రామపురం, తాటిచెట్లపాలెం వరకు పచ్చదనంతో కళకళలాడుతోంది. గురుద్వారా కూడలి వద్దనున్న గ్రీన్‌బెల్ట్‌ను ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాన్ని కొందరు వ్యాపారులు ఆక్రమించి అక్రమంగా ఇసుక, పిక్క వంటి నిర్మాణ సామగ్రిని కుప్పలుగా పోసి అమ్ముతుండటంతో పచ్చదనం దెబ్బతింటోంది. ఆ తర్వాత తాటిచెట్లపాలెం వరకు గ్రీన్‌బెల్ట్ బాగా అభివృద్ధి చెందింది. ధర్మానగర్, జోగారావునగర్, కప్పరాడ, కంచరపాలెం ప్రాంతాల్లో పలుచోట్ల ఆక్రమణలకు గురైంది.



తాటిచెట్లపాలెం హైవేలో పెట్రోల్ బంక్ వద్ద కనిపించని గ్రీన్‌బెల్ట్

సమస్య ఉన్న ప్రాంతాలివీ..

★★ తాటిచెట్లపాలెం ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్వాహకులు తమ వ్యాపారం కోసం గ్రీన్ బెల్ట్ అన్నదే లేకుండా టైల్స్‌తో రహదారిలా తయారు చేసుకొని వినియోగించుకుంటున్నారు.

★★ కంచరపాలెం జాతీయ రహదారి ప్రాంతంలో బస్టాప్ వద్ద అక్కడున్న వ్యాపారులు గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని వాహనాల పార్కింగ్ కోసం వినియోగించుకుంటున్నారు.

★★ ధర్మానగర్ వద్ద ఓ స్టీల్, సిమ్మెంట్ విక్రయించే వ్యాపారి గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని తన షాపుతో కలిపేసుకున్నారు.

★★ ఊర్వశి కూడలి వద్ద జాతీయ రహదారి పక్కన వ్యాపారాల కోసం ఆక్రమించేశారు.

★★ కంచరపాలెం పోలీస్ స్టేషన్ వద్ద గ్రీన్‌బెల్ట్‌ను ఆక్రమించి కొందరు ఇల్లు, దుకాణాలు నిర్మించేసినా పట్టించుకున్న నాధుడు లేడు. దీంతో ఇక్కడ ఆక్రమణదారులు రోజురోజుకీ పెరుగుతున్నారు.

★★ ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఓ కార్ల షోరూం నిర్వాహకులు గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని తమ వాహనాల్ని నిలపడానికి వాడుకుంటున్నారు. ఈ ప్రాంతంలోనే విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయకుండా వదిలేయడంతో అక్కడ పచ్చదనం హరించుకుపోయి మోడి వారినట్లుగా తయారైంది.

★★ బిర్లా కూడలి వద్ద ఓ షోరూం నిర్వాహకులు హైవే గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక్కడ సంస్థకు చెందిన సామగ్రిని భద్రపర్చుకుంటున్నారు.

★★ బిర్లా కూడలి వద్ద గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని కొందరు ఆక్రమించి ఆటోరిక్షాలు, వ్యాన్లు, కార్ల నిలిపివేతకు వినియోగించుకుంటున్నారు.

★★ జ్యోతినగర్ వద్ద ఓ వ్యాపారి గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని తమ అవసరాల కోసం వినియోగిస్తుండగా, ఓ స్వచ్ఛంద సంస్థ నర్సరీ కోసం వినియోగించుకుంటోంది.

★★ పంజాబి హోటల్ వద్ద కొంతమంది చిల్లర వ్యాపారులు, చేపల వ్యాపారులు ఆక్రమించి చిన్నపాటి మార్కెట్‌గా రూపొందించుకొని వినియోగించుకుంటున్నారు.

★★ పంజాబిహోటల్ వద్ద కొందరు క్రీడా సముదాయంగా మలుచుకొని వినియోగించుకుంటున్నారు.

★★ శాంతిపురం వద్ద కొంతమంది వ్యాపారులు ఆక్రమించి అక్కడ దుకాణాలు ఏర్పాటు చేశారు.



ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఓ షోరూం నిర్వాహకులు వాహనాల పార్కింగ్‌కు వినియోగించు కుంటున్న దృశ్యం

★ ఊర్వశీకూడలి నుంచి ఆర్అండ్‌బి కూడలి వరకు ఏర్పాటు చేసిన ద్విచక్ర, నాలుగు చక్రాల వాహన షోరూంలకు సంబంధించిన కొందరు యజమానులు హరితవనాన్ని పూర్తిగా ఆక్రమించి వారికి ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేసుకున్నారు. అసలు మొక్కలు వేసేందుకు వీలులేకుండా ఆయా ప్రాంతాలను తయారు చేశారు. మరికొంత మంది సేవామార్గానికి ఆనుకొని ఉన్న కాల్వలను కప్పేసి నిర్మాణాలు చేసుకున్నారు. వీటిపై పలువురు ప్రకృతి ప్రేమికులు అనేక సార్లు జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.



గ్రీన్‌బెల్ట్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు

కాల్వల్ని కప్పేసి నిర్మాణాలు

బిర్లాకూడలి నుంచి ఆర్అండ్‌బి కూడలి వరకు ఇరువైపులా ఎనిమిది ద్విచక్ర, నాలుగు చక్రాల షోరూంలు ఉన్నాయి. వీటిల్లో కొన్ని వాహన షోరూంల నిర్వాహకులు ఏకంగా సేవామార్గంలో కాల్వల్ని కప్పేసి నిర్మాణాలు చేపట్టారు. దీంతో ఎత్తైన ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు పారే వీలు లేకుండా సేవామార్గం గుండా ప్రవహిస్తోంది. దీంతో ఇక్కడ నిత్యం తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ ఉంటుంది.



మార్కెట్ నిర్వహిస్తున్న గ్రీన్‌బెల్ట్ ప్రాంతం

దేవుడి పేరిట ఆక్రమణలు: నగరంలోని జాతీయ రహదారి పొడవునా దైవభక్తి పేరిట కొందరు గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించి తమ సొంత కార్యకలాపాల్ని కొనసాగిస్తున్నారు. దీనివల్ల పంజాబు హోటల్ ఏరియాలో సేవామార్గం చిన్నదిగా తయారై నిత్యం ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి.



బిర్లాకూడలి వద్ద ఓ షోరూం నిర్వాహకులు గ్రీన్‌బెల్ట్ స్థలంలో ఏర్పాటు చేసుకున్న సామాన్లు



జోగారావునగర్ వద్ద గ్రీన్‌బెల్ట్‌లో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఇలా చేస్తే మేలు

- గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో ఆక్రమణల్ని ఒకటి, రెండు చోట్ల తొలగించేసి, ఆ తర్వాత వదిలేయకుండా పూర్తిస్థాయిలో నగరం అంతా ఒకేసారి అమలు చేయాలి.
- గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించి దుర్వినియోగం చేస్తున్న వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. కబ్జాదారులకు తరచూ జరిమానాలు విధిస్తూ, కేసులు నమోదు చేయాలి.
- గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. అవసరం ఉన్న చోట్ల ప్రహరీల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.
- గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చే వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించాలి. బాగా అభివృద్ధి చేసిన సంస్థలకు చెందిన పేర్లు, బోర్డులను అక్కడ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించి ప్రచారానికి అనుమతించాలి.

ఇషా సందడి



ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం నగరానికి వచ్చిన సినీ కథానాయిక ఇషా చావ్లా సందడి చేశారు. ఆమెను చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపారు.

అప్పన్న సన్నిధిలో..: సినీనటి ఇషా చావ్లా ఆదివారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.

న్యూస్‌టుడే, ఎన్ఏడీకూడలి, సింహాచలం

కళాకృతుల్లో కొత్తదనం



ఇసుకతో దుర్గామాత సైకత శిల్పం




సుద్ద ముక్కలతో వేంకటేశ్వరస్వామి

అతను కుంచె పట్టుకుంటే అందమైన చిత్తరువు రూపుదిద్దుకుంటుంది. చేతిలోని సుద్ద ముక్క చక్కటి కళాకృతిని సంతరించుకుంటుంది. పనికి రాని కాగితాలు ముద్దొచ్చే బొమ్మల్లా మారిపోతాయి. ఇలా పలు రకాలుగా ప్రతిభ చాటుతున్న అతడే అక్కయ్యపాలెం దరి శ్రీనివాసనగర్‌కు చెందిన **కుప్పిలి శాంతకుమార్.** ఇతడికి చిన్నప్పటి నుంచీ కళలపై ఆసక్తి. ఎవరి దగ్గరా ప్రత్యేకించి శిక్షణ పొందకపోయినా.. ఒక్కో అంశంలో తనను తాను మెరుగు పరుచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఓ కార్యాలయంలో కొరియర్ బోయ్‌గా పనిచేస్తూ ఖాళీ సమయాన్ని కళలకోసం వెచ్చిస్తున్నాడు.



సుద్దముక్కలతో శాంతకుమార్ రూపొందించిన వేంకటేశ్వర స్వామి రూపు, బాబా మందిరం, అయ్యప్పస్వామి మందిరం ప్రత్యేకమైనవి. రైలు, 2011లో వరల్డ్ కప్ క్రికెట్ మైదానం వంటి రూపాలు వేటికవే కొత్తగా కనిపిస్తాయి. సైకత శిల్పాల్ని తీర్చిదిద్దడంలోనూ అందెవేసిన చెయ్యే. శివరాత్రి రోజున తీరంలో ఇసుకతో శివుని ముఖచిత్రం రూపొందించి పలువురు మన్ననలు పొందాడు. ఆయిల్, వాటర్ కలర్ పెయింటింగ్‌లోనూ ఆయనకు ప్రవేశం ఉంది. ఇతడు విప్లవం, అమ్మ, చెల్లి, రైతు, కొత్త సంవత్సరం.. తదితర అంశాలపై పాతిక వరకు కవితలు కూడా రాశాడు. వచ్చే వినాయక చవితికి పనికిరాని కాగితాలతో ఆరు అడుగుల ఎత్తులో గణపతి ప్రతిమ తయారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ తయారీలో వాడే రంగులు కాలుష్య రహితమైనవిగా ఉండేటట్లు చూసుకుంటానని అంటున్నాడు.

—న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం,



సుద్ద ముక్కలతో దేశ నాయకుల చిత్రాల రూపకల్పన

ఎన్ని సదుపాయాలు కల్పించినా.. ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా.. మన ప్రభుత్వాసుపత్రుల్లోని చికిత్సల తీరు మాత్రం మారడంలేదు. వెల్లువలా వచ్చే రోగులు.. అందరికీ ఒకేసారి చికిత్స చేసేంత సాధన సంపత్తి లేకపోవడంతో ఉన్నదానిలోనే సర్దుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఘనత వహించిన కింగ్‌జార్జి ఆసుపత్రి కూడా ఇందుకు మినహాయింపు కాదు. రేపటి తరానికి ప్రతినిధులైన చిన్నారులకు చికిత్స అందించే వార్డులోని దృశ్యాలు చూస్తే ప్రజారోగ్యంలో ఇంకా ఎంతదూరం పయనించాలో స్పష్టమవుతోంది.

మంచాలు 40 రోగుల సంఖ్య 72

న్యూస్‌టుడే – వన్‌టౌన్

కేజీహెచ్‌లో కిటకిటలాడుతున్న పిల్లల వార్డు

చికిత్స అందించేందుకు తప్పని ఇబ్బందులు



పిల్లల వార్డులోని ఐపీసీయూలో ఒకే మంచంపై ఇద్దరు చిన్నారులు



పిల్లల వార్డు బయట నిరీక్షిస్తున్న రోగుల బంధువులు

ఇరుకు మంచాలపై సర్దుకోలేక...

కేజీహెచ్‌లోని ఇంటెన్సివ్ పీడియాట్రిక్ కేర్ యూనిట్(ఐపీసీయూ) నిత్యం రద్దీగా ఉంటోంది. మంచానికి ఇద్దరు చొప్పున.. ఒక్కోసారి ముగ్గురు చొప్పున పిల్లల్ని పడుకోబెట్టి చికిత్స అందించాల్సి వస్తోంది. ఇద్దరికీ ఆక్సిజన్ అవసరమైతే ఒక పిల్లాడిని వేరొక చోటుకు తరలించేందుకు వైద్యులు నానా ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు. మూడు జిల్లాలకు చెందిన చిన్నారులను ఉన్నత వైద్య సేవల కోసం ఇక్కడకు తరలిస్తారు. అత్యవసర, ప్రాణాపాయ స్థితిలో వచ్చే పసి వాళ్లకు చికిత్స అందించేందుకు ఐపీసీయూ విభాగంలో ఉన్న 40 మంచాలున్నాయి. అవికూడా చిన్నవిగా ఉంటాయి. ఇక్కడ నిత్యం రోగుల అధిక రద్దీ ఉంటోంది. ప్రస్తుతం జ్వరాలు ఎక్కువగా ఉండటంతో చికిత్స కోసం తరలిచ్చే పిల్లల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో గత నాలుగైదు రోజుల నుంచి ఐపీసీయూ విభాగం కిటకిటలాడుతోంది. 40 మందికి చికిత్సపొందే అవకాశమున్న ఈ విభాగంలో 72 మంది ఉన్నారు. తీవ్రమైన జ్వరాలు, వణుకు, ఇతరత్రా అనారోగ్యానికి గురై వచ్చిన వారే అధికంగా ఉన్నారు. మంచాలు చాలకపోవడంతో ఇద్దరేసి చిన్నారులకు ఒకటి చొప్పున కేటాయించారు. ఆ మంచంపైనే చిన్నారులను పడుకోపెట్టి చికిత్స అందిస్తున్నారు. వారి చెంతనే తల్లులు ఉంటున్నారు. దీంతో వార్డు కిటకిట లాడుతోంది.

చికిత్స అందించాలన్నా ఇబ్బందే...

పిల్లల్లో తలెత్తే ఆయాసం తగ్గడానికి నెబ్యులేచర్ ద్వారా చికిత్స అందిస్తారు. అసలే చిన్నపాటి మంచాలు.. పైగా దానిపై ఇద్దరు.. దీనికితోడు చికిత్స అందించే పరికరాలు.. వెరసి చికిత్సకోసం వచ్చే చిన్నారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇది అత్యవసర విభాగం కావడంతో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సంఖ్య ఇక్కడ అధికంగానే ఉంటుంది. ఆక్సిజన్ మాత్రం మంచానికి ఒకవైపు మాత్రమే ఉంటుంది. ఇద్దరు చిన్నారులకు ఆక్సిజన్ అవసరమైన సందర్భంలో చిన్నారిని ఇంకోచోటుకు తరలించి నర్సింగ్ సిబ్బంది చికిత్సను అందిస్తున్నారు. లోపల పరిస్థితి ఇలా ఉంటే ఐపీసీయూ, ఎన్ఐసీయూల్లో దాదాపు 200 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. వీరి సహాయకులు అంతకు రెట్టింపు ఉన్నారు. వీరంతా ఆసుపత్రి బయట పడిగాపులు కాస్తున్నారు. ఆరుబయటే భోజనాలు చేస్తున్నారు. నిద్ర వస్తే వార్డును ఆనుకొని ఉన్న షెడ్లలో కునుకుతీస్తున్నారు.



ఆరుబయటే చిన్నారుల కుటుంబ సభ్యుల భోజనాలు

తగినంత స్థలం లేదు

కేజీహెచ్‌కు వచ్చే రోగుల తాకిడి అధికమైంది. అందుకుతగ్గట్టుగా వార్డును విస్తరించే పరిస్థితి లేదు. దీంతో ఇబ్బందులు వస్తున్నాయి. అయినప్పటికీ ఉన్నంతలో మరిన్ని పడకలు వేసేందుకు చర్యలను తీసుకుంటాం.

– డాక్టర్ జి.అర్జున, పర్యవేక్షక వైద్యాధికారి, కేజీహెచ్

జలక్రీడల బోటింగ్ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

రుషికొండ(సాగర్‌నగర్): రుషికొండ బీచ్‌లో జలక్రీడల నిర్వహణకు సంబంధించి బోటింగ్ కేంద్రం నిర్మాణపనులు ఆదివారం నుంచి చేపడుతున్నారు. ఇక్కడ సముద్రతీరానికి అతిచేరువలో దాదాపు ఎకరా భూమిని ప్రభుత్వం 2000 సంవత్సరానికి ముందే జిల్లా క్రీడాభివృద్ధిసంస్థకు కేటాయించింది. సంబంధిత భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి చుట్టూ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఇటీవల జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారులు ఇనుపకంచె ఏర్పాటు చేశారు. సముద్రంలో విన్యసించే సర్ఫింగ్ తదితర విన్యాసాలతో పాటు జలక్రీడలకు సంబంధించిన పడవలను భద్రపర్చుకోవడానికి అనువుగా దాదాపు రూ.5లక్షలు వెచ్చించి ఈ కేంద్రాన్ని నిర్మిస్తామని అధికారులు పేర్కొన్నారు.

సింహగిరికి కల్యాణ శోభ : ఒక్కరోజే 40 వివాహాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సింహగిరిపై ఆదివారం ఒక్కరోజే అధిక సంఖ్యలో పెళ్లిళ్లు జరిగాయి. నృసింహ మండపంలో ఉదయం ఎక్కువ పెళ్లిళ్లు జరగడంతో మండపం కళకళలాడింది. పెళ్లి బృందాలతో సత్రాలు కాటేజీలు ఖాళీలు లేకపోవడంతో కొందరు భక్తులు వసతి కోసం ఇబ్బంది పడ్డారు. పెళ్లి జంటలతో అప్పన్న ఆలయం కళకళలాడింది. కొండ దిగువన కొండపై మొత్తం 40 పెళ్లిళ్లు జరిగినట్లు పురోహితులు పేర్కొన్నారు.

ఆడిట్ సమస్యల్ని పరిష్కరిస్తాం

సింహాచలం: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఆడిట్ సమస్యల్ని సకాలంలో పరిష్కరిస్తామని ప్రాంతీయ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్ అన్నారు. ఆదివారం ఆయన అప్పన్న స్వామిని దర్శించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. మూడు జిల్లాలకు సంబంధించిన ఆడిట్ సమస్యలన్నింటినీ బృందాలుగా ఏర్పడి త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఆంధ్రా యూనివర్శిటీలో ఈనెల 11న సమావేశమై చర్చించామన్నారు. సింహాచలం దేవస్థానంలో కొన్ని ఆడిట్ అభ్యంతరాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. శాఖా పరమైన సమస్యల కారణంగా జీవీఎంసీ లాంటి పెద్ద సంస్థల్లో అయిదారేళ్ల నుంచి ఆడిట్ అభ్యంతరాలున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ అభ్యంతరాలన్నిటినీ నవీకరిస్తామని తెలిపారు. అంతకు ముందు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

చోరీ కేసు నమోదు

మధురవాడ: పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీ జరిగినట్లు కేసు నమోదైందని సీఐ కె.లక్ష్మణమూర్తి తెలిపారు. ఆ వివరాలు.. 4వ వార్డు పరిధి కె-2 కాలనీలో మీసాల మంగమ్మ టీ దుకాణం నిర్వహిస్తోంది. భర్త రామకృష్ణ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన శుక్రవారం ఉదయమే విధులకు వెళ్లిపోయారు. మంగమ్మ దుకాణం మూసి సామాన్ల కోసం నగరంలోకి వెళ్లి సాయంత్రం ఇంటికొచ్చే సరికి ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు పుస్తెలతాడు తదితర సుమారు మూడున్నర తులాల బంగారు వస్తువులు చోరీ అయినట్లు బాధితురాలు ఫిర్యాదు చేశారని సీఐ పేర్కొన్నారు. నేరవిభాగపు ఎస్ఐ అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మాన్సాస్ ట్రస్టు భూములపై ....

ఆనందపురం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు



కుసులవాడ సర్వే సంఖ్య 92లో మాన్సాస్ ట్రస్టుకు చెందినవిగా చెప్పుకొంటున్న భూములు

ఆనందపురం, న్యూస్‌టుడే : సింహాచలం దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ ఫిర్యాదు మేరకు ఆనందపురం మండలం కుసులవాడలో ఉన్న మాన్సాస్ ట్రస్టుకు చెందిన భూముల ఆక్రమణకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు సీఐ ఆర్.గోవిందరావు ఆదివారం సాయంత్రం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కుసులవాడ సర్వే సంఖ్య 92లో 12.44 ఎకరాలు, 144లో 6.04 ఎకరాలు కలిపి 18.48 ఎకరాల భూమి చేతులు మారడం, ఆ భూములపై యాక్సిస్ బ్యాంక్ నుంచి సుమారు రూ.29 లక్షల వరకు రుణాలు పొందినట్లు గుర్తించి అందుకు సంబంధించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఈవో ఫిర్యాదు చేశారని సీఐ పేర్కొన్నారు. 2010 నుంచి 2013 వరకు మూడేళ్ల వ్యవధికి విశాఖకు చెందిన ఓ కుటుంబానికి కౌలుకు ఇచ్చినట్లు సంబంధిత పత్రాలను ట్రస్టు అధికారులు అందించారన్నారు. ఆ ఫిర్యాదు మేరకు 155/17 నంబరుతో ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తు దృష్ట్యా నిందితుల వివరాలు వెల్లడించలేమని సీఐ పేర్కొన్నారు. సెక్షన్ 420, మోసపూరిత కుట్ర, దస్త్రాల తారుమారు, భూ ఆక్రమణ వంటి వాటితో కేసు నమోదు చేశామన్నారు.

ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం

సాగర్‌నగర్, ఎండాడ, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16వతేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలను ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మందిరంలోని రాధాకృష్ణుల విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. శ్రీకృష్ణభగవానుడి మహిమలను చాటిచెబుతూ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఇస్కాన్ మందిర ప్రాంగణాన్ని వివిధరకాల విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవిని, ఆధ్యాత్మిక నిపుణుడు ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు



అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

'రంగుల' ప్రపంచంలో రాణించాలి.. హీరోగా ఓ వెలుగు వెలగాలి..
క్యారెక్టర్ ఆర్టిస్టునై ప్రకాష్‌రాజ్‌ను మరిపించాలి. 'నటనే' జీవితం కావాలి..

ఇలా ఒక్కొక్కరిది ఒక్కొక్క లక్ష్యం.. దాన్ని సాకారం చేసుకోవడానికి వారికి ఓ గొప్ప అవకాశం దొరికింది. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డి) వారిలోని కసిని సానపెడుతోంది. బయట సంస్థల్లో నటనలో శిక్షణ పొందాలంటే రూ. లక్షలు పెట్టాల్సిందే. కానీ దిల్లీలోని ఎన్ఎస్‌డి స్వయంగా విశాఖలో నెల రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తోంది. ఏయూలోని టీఎల్ఎన్ సభా హాలులో జరుగుతున్న నెల రోజుల శిక్షణ శిబిరంలో నటనలో వీరు రాటు దేలుతున్నారు. ఈ శిక్షణ తమ భావిజీవితానికి గొప్ప పునాది అవుతుందని ఆనందిస్తున్నారు.

ఎన్ఎస్‌డి ఆధ్వర్యంలో నెల రోజుల శిక్షణ

అందరి లక్ష్యం నటనలో రాణించాలని

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే



ఎన్నెన్నో ఆశలు గుండెల్లో ఉన్నాయి..

ఆంధ్ర విశ్వవిద్యాలయం, నాట్యసుధ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలు సంయుక్తంగా శిబిరాన్ని నిర్వహిస్తున్నాయి. ఎన్ఎస్‌డి నుంచి పలువురు ఫ్యాకల్టీ, ముఖ్య శిక్షకులు ఇక్కడకు వచ్చి శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 26 మంది ఔత్సాహికులు శిక్షణ పొందుతున్నారు. నటన, మూవ్‌మెంట్, వాయిస్, కాస్ట్యూమ్ డిజైనింగ్, మేకప్, చరిత్ర ఇలా నటరంగానికి సంబంధించి ఎన్నో అంశాలను నేర్చుకుంటున్నారు.

హీరో కావాలని...



మాది హైదరాబాద్, బీటెక్ చదివాను. హీరో కావాలని ఆసక్తితో నటనలో చేరాను. ఇంటర్ చదివే రోజుల నుంచి నటనపై ఆసక్తి పెరిగింది. డ్రామాల వల్ల కూడా నటనపై పట్టు పెరుగుతుందని ఒక డ్రామాలో నటించాను. ఎన్ఎస్‌డి నటనపై అందిస్తున్న శిక్షణ చాలా బాగా సాగుతోంది. అనుభవజ్ఞులైన వారు నటన నేర్పుతున్నారు. ఎన్ఎస్‌డి లాంటి సంస్థ ద్వారా ఉచిత శిక్షణ పొందగలగడం చాలా ఆనందంగా ఉంది. **- సి.హెచ్.కార్తీక్**

క్యారెక్టర్ ఆర్టిస్ట్ కావాలని..

మాది విశాఖపట్నమే. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకోవాలని ఉంది. ఇప్పటికే 15 లఘుచిత్రాలు, ఫీచర్స్ ఫిల్మ్స్, రెండు సీరియళ్లు, పలు నాటకాల్లో నటించాను. మనసు మమత సీరియల్‌లోను నటించాను. అనుభవజ్ఞులైన వారు నటనలో శిక్షణ ఇస్తున్నారు. ఈ రంగంలోని అన్ని అంశాలపైనా శిక్షణ ఇవ్వడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశపడుతున్నాను. మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను. **- పి.అన్వేష్**





నృత్య శిక్షణ

27 ఏళ్ల అనంతరం..



1980లో విశాఖలో నటన, దర్శకత్వం తదితరాలపై ఎన్ఎస్‌డి శిక్షణ ఇచ్చింది. అప్పటి నుంచి విశాఖలో ఇటువంటి అవకాశం ఇక్కడి వారికి కలగలేదు. ఔత్సాహికుల కోసం ఎన్ఎస్‌డి ద్వారా చేసిన ప్రయత్నంలో భాగంగా నెలరోజుల కార్యశాల నిర్వహణకు అనుమతి ఇచ్చారు. అప్పట్లో శిక్షణ ఇచ్చిన ఎం.కె.రైనా ప్రస్తుతం కూడా శిక్షణ ఇస్తున్నారు. ఈయనతోపాటు పలువురు ఎన్ఎస్‌డి ఫ్యాకల్టీతోపాటు, అనుభవజ్ఞులైన వారితో ఉచిత శిక్షణ ఇస్తున్నాం. ఇటువంటి శిక్షణలకు బయట లక్షల్లో వ్యయం అవుతుంది. ఈ శిబిరం ఔత్సాహికులకు చాలా ఉపయుక్తం.

– చలసాని జయప్రద, నాట్య సుధ, వ్యవస్థాపక కార్యదర్శి

యాక్టింగ్ కోర్సు పూర్తిచేశాను..



మాది తిరుపతి. జీవితంలో మంచి నటుడుఇని కావాలన్నది ఆశ. హైదరాబాద్‌లోని రామానాయుడు ఫిల్మ్ స్కూల్‌లో యాక్టింగ్ కోర్సు పూర్తిచేశాను. చిన్న నాటి నుంచి నటనపై మక్కువ ఉంది. ఎన్ఎస్‌డి నట శిక్షణలో కార్యశాల నిర్వహిస్తోందని తెలిసి దరఖాస్తు చేశాను. శిక్షణ పొందే అవకాశం నాకు దక్కింది. నటనకు కావాల్సిన అన్ని అంశాలను కొద్దిరోజుల శిక్షణలోనే నేర్చుకోగలుగుతున్నాను. ఈ శిక్షణ నాకు భావిజీవితంలో మంచి అవకాశాలు తెస్తుందని ఆశపడుతున్నాను...

– ఎన్.ఎం.రాజశేఖర్

రెండు కళ్లు..



నటన, వస్త్రాలంకరణ (కాస్ట్యూమ్స్ డిజైనింగ్) రెండు కళ్లు లాంటివి. నటనకు తగిన వస్త్రధారణతోనే నిండుదనం వస్తుంది. సన్నివేశానికి తగిన రీతిలో ఎటువంటి దుస్తులు ధరించాలి. ఎలా ఉండాలి. ఇలా పలు అంశాలపై శిక్షణ ఇస్తాం. ఇది వారికి ఎంతగానో ఉపయుక్తం అవుతుంది.

- కృతి, కాస్ట్యూమ్స్ డిజైనంగ్ శిక్షకులు, ఎన్ఎస్‌డి, దిల్లీ



నటనలో శిక్షణ పొందుతూ...

ప్రాథమిక అంశాలపై శిక్షణ..

ఈ శిబిరంలో నటనపై ఆసక్తి ఉన్నవారికి ప్రాథమిక అంశాలపై శిక్షణ ఇస్తున్నాం. థియేటర్ గేమ్స్, యాక్టింగ్, శరీర కదలికలు, యోగా తదితరాలపై శిక్షణ ఇస్తున్నాం. ఇది నటులకు చాలా ఉపయుక్తం. గాత్రంపై విపిన్ భరద్వాజ, మేకప్‌పై హరిశ్చంద్ర, తెలుగునాటక రంగంపై డిఎస్ఎన్ మూర్తి, థియేటర్ చరిత్రపైన శిక్షణ ఇచ్చారు. వీరితోపాటు పలువురు నిపుణులు శిక్షణ ఇస్తున్నారు.

- విపిన్, కుమార్, న్యూదిల్లీ





ర్యాలీని ప్రారంభిస్తున్న కృష్ణబాబు, ఆచార్య రవిరాజు తదితరులు

అవయవ దానం ఎంతో గొప్పది..

ఏయూ ప్రాంగణం : అవయవదానం ఎంతో గొప్పదని పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు పేర్కొన్నారు. మరణానంతరం అవయవాలను దానం చేయాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ విశాఖ సాగరతీరంలో ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను కృష్ణబాబు ప్రారంభించారు. ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ రవిరాజు, సింబయాసిస్ ఛైర్మన్ ఒ.నరేష్‌కుమార్, పినాకిల్ ఆసుపత్రి వైద్యులు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, అపోలోతో పాటు పలు సంస్థలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. డాక్టర్ ఎస్.విజయకుమార్, సీతామహాలక్ష్మి తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వేలాదిగా విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు అవయవ దానంపై అవగాహన కల్పించే ఈ ర్యాలీలో పాల్గొనడంతో ఆదివారం సాయంత్రం సాగరతీరం సందడిగా మారింది.

ఏయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

ఏయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోను ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులతో అవయవదానాన్ని ప్రోత్సహిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎన్ఎడి పాల్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ

డాక్టర్ ఎస్.రంగనాథన్ జయంతి వేడుకలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.రంగనాథన్ 125వ జయంతి ఆదివారం ఏయూ ప్రధాన లైబ్రరీలో జరిగింది. ఏయూ ఆర్ట్స్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య రామమోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. డాక్టర్ రంగనాథన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ ఆచార్య విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భాజపా ద్విచక్రవాహన ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించి 75 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని భాజపా ఆధ్వర్యంలో బీచ్‌రోడ్‌లో ద్విచక్రవాహన ర్యాలీని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. బీచ్‌రోడ్ వైఎంసిఎ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఎల్ఐసి కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. భాజపా నగర అధ్యక్షులు నాగేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.



తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

తెలుగుకు వెలుగుతెద్దాం..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తెలుగుకు పూర్వ వైభవం కోసం తెలుగుదండు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సాగరతీరంలో శోభాయాత్ర నిర్వహించారు. తెలుగుతల్లి విగ్రహంతో బీచ్‌రోడ్‌లో కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఏ వరకు యాత్ర సాగింది. విద్యలో తెలుగు మాధ్యమం కొనసాగించాలని కోరుతూ ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రికి 10వేల ఉత్తరాలు పంపాలన్న లక్ష్యం వీరిది. తెలుగుదండు సమన్వయకర్త పరవస్తు ఫణిశయన సూరి, ఏయూ రిజిస్ట్రారు ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, కవి వేదగిరి రాంబాబు, ఎస్.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కవులు, తెలుగు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగుదండు శోభాయాత్రలో పాల్గొన్న ఫణిశయన సూరి, ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమా మహేశ్వరరావు తదితరులు ←





ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- ☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- ☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

- ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
- బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
- సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
- డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
- ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
- ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ☆ కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

- ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
- బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
- సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
- డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
- ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
- ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
- జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 **ఆగస్టు**

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$

Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):

Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):

Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.


8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.

Assumptions:

I. The format and emphasis of different types of letters is different.

II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.

Assumptions:

I. Person checking knows the desired mode of travel.

II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.

Assumptions:

I. There are different types of pens available.

II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)

I. He was born between year 2005 and 2011.

II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?

I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.

II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- దండెం రాజయ్య, *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ఎం. లింగమూర్తి, *నల్లగొండ*

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO — **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

ఆరోగ్య శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

తెలుగునాడు వైద్యఆరోగ్య ఉద్యోగుల సంఘం డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆరోగ్యశాఖ పరిధిలోని క్షేత్రస్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని తెలుగునాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం తెదేపా కార్యాలయంలో తెలుగునాడు వైద్యఆరోగ్య ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎస్.ఆర్. మూర్తి నేతృత్వంలో జరిగింది. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. రామ్మోహనరావు, ప్రాంతీయ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. భానుమూర్తి, ఉపాధ్యక్షుడిగా బి. శ్రీనివాసాచార్యులను నియమించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానం చేశారు. క్షేత్రస్థాయిలో ఖాళీలున్న స్త్రీ, పురుష ఎంపీహెచ్‌ఏలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టు పోస్టులను భర్తీ చేయాలని, కొత్త పీఆర్సీ కోసం కమిటీ వేయాలని, 2015 పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



తెలుగునాడు వైద్యఆరోగ్యఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఎన్ఎస్ఆర్‌మూర్తి, ఆర్.రామ్మోహన్‌రావు, వై.శ్రీనివాసరావు తదితరులు

తెరపై ఈనాడు

నేనే రాజు నేనే మంత్రి: శారద, శ్రీరామ, జోతి, విమాక్స్-2, శ్రీకన్య, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 6.50, 9.50
జయ జానకి నాయక: శ్రీవెంకటేశ్వర, రమాదేవి 11.00, 6.30, శరత్, కామేశ్వరి 11.00, 2.30, విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-1
లై: వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి 6.15, 9.45; మెలోడి 11.00, లీలామహల్, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
TOILET EK PREM KATHA : 2.30, 10.00 : రమాదేవి
నక్షత్రం: విమాక్స్ 3 2.30, 9.45
ఫిదా : జగదాంబ, కిన్నెర, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2,
గుంటూరోడు: శ్రీకాంతి
గౌతమ్‌నంద: మెలోడి 2.30, 6.30, 9.45
నిన్నుకోరి : పరమేశ్వరి పిక్చర్ పేలస్
దర్శకుడు : విమాక్స్-3 11.00, 6.15

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 87; డ్రెస్డ్: 144; స్కిన్‌లెస్: 154.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 78; లైవ్: 92; డ్రెస్డ్: 129; స్కిన్‌లెస్: 152.
(కిలోకి – రూపాయలలో)

వాహనం ఢీకొని వ్యక్తి మృతి



వృద్ధుడి మృతదేహం

మాధవధార, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో పంజాబు హోటల్ వద్ద శనివారం తెల్లవారుజామున వాహనం ఢీకొని ఒక వృద్ధుడు మృతి చెందాడు. ఆ వృద్ధుడు రోడ్డు దాటుతుండగా వాహనం బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు విడిచాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. మృతి చెందిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియలేదని, సుమారు 55 సంవత్సరాలు ఉంటాయని సి.ఐ. ఎన్.వి ప్రభాకర్ తెలియజేశారు. బంధువులు ఎవరైనా ఉంటే ఎయిర్‌పోర్టు పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

కారు ఢీకొని నేవీ అధికారి మృతి



తపస్‌కుమార్ మృతదేహం

సింధియా, న్యూస్‌టుడే : నేవల్ బేస్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో నేవీ అధికారి ఒకరు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు... నౌకాదళంలో పెట్టీ అధికారిగా తపస్‌కుమార్ మహారాణా (33) విధులు నిర్వహిస్తున్నారు. ఉదయాన్నే నేవీ క్రీడా మైదానానికి వెళ్లి వ్యాయామం, ఆసనాలు పూర్తి చేసుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరుగు పయనమయ్యారు. నేవల్‌బేస్ ద్వారం సమీపంలో ఉన్న వేగ నియంత్రికల వద్ద ద్విచక్ర వాహనానికి బ్రేకు వేయడంతో... వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన తపస్‌కుమార్‌ను ఐఎన్ఎస్ కల్యాణి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ఓ కుమారుడు ఉన్నారు. ఈ కేసుని మల్కాపురం ఎస్సై రాంబాబు దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో ఈనాడు

★ **ఉదయం 10 గంటలకు** ఏయూ ప్లాటినమ్ జూబ్లీ అతిథి గృహంలో ఏయూ అల్యూమ్నీ డిఫెన్స్ ఛాప్టర్ సమావేశం
★ సీతమ్మధారలోని వేద రక్షణ సభ హాల్లో శ్రీ కృష్ణలీలామృతం
★ **మధ్యాహ్నం 12.30 గంటలకు** సెవెన్‌హిల్స్ ఆసుపత్రి సమీపంలోని రాక్‌డేల్ హోటల్లో జీఎస్‌టీ పరిణామాలపై రైల్వే గుత్తేదారుల సమావేశం
★ **సాయంత్రం 3 గంటలకు** పాపాహోంలో మైల్‌స్టోన్ ఆధ్వర్యంలో స్వాంతత్ర్య వేడుకలు
★ **3.30 గంటలకు** ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద నుంచి సీపీఈ కళాశాల ఆధ్వర్యంలో 400 అడుగుల జాతీయజెండా ప్రదర్శన

తిరుమలదర్శిని

వసతి: రూ. 500: అక్టోబరు 8 నుంచి డిసెంబరు 11 వరకు, రూ. 100: అక్టోబరు 8 నుంచి డిసెంబరు 11 వరకు, రూ. 50: ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ. 200): అక్టోబరు 8 నుంచి డిసెంబరు 11 వరకు, దర్శనం: రూ. 50: ఖాళీలు లేవు, రూ. 300 (శీఘ్రదర్శనం): ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 5, 19, 23, 27, 30, అక్టోబరు 7న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : . ఆగస్టు 13 నుంచి డిసెంబరు 11 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం ఆగస్టు 20 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

వెబ్‌సైట్: ttdsevaonline.com

దాతల సాయం..ఎందరికో మార్గదర్శకం

అప్పన్న అన్నదాన పథకానికి నేటికి 28 ఏళ్లు

సింహాచలం, న్యూస్‌టుడే: అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న సూక్తితో సింహాచలం దేవస్థానం ఉద్యోగులంతా సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన అప్పన్న నిత్యాన్నదాన పథకానికి సోమవారంతో 28 ఏళ్లు పూర్తి. 1989 ఆగస్టు 14న దేవస్థానం ఉద్యోగులంతా ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పట్లో ఉన్న 200 మంది ఉద్యోగుల జీతాలు అంతంతమాత్రమే అయినప్పటికీ వారికి దేవాదాయశాఖ పెంచిన కరవు భత్యం సొమ్ము నుంచి కొంత డబ్బు వసూలు చేసి 200 మంది భక్తులతో పథకం ప్రారంభించగా అప్పటి నుంచి నిరాటంకంగా కొనసాగుతోంది. ఈ పథకంలో ఇప్పటి వరకు 18 వేలమంది దాతలు భాగస్వాములుగా చేరి సహకరించారు. దాతలు సమర్పించిన విరాళాలు వివిధ బ్యాంకుల్లో రూ. 19 కోట్ల ఫిక్సడ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. వీటిపై ఏడాదికి వడ్డీ రూ. 1.20 కోట్లు వస్తోంది. ఇతర విరాళాలు కలిపి ఏడాదికి సుమారు రూ. 3 కోట్లు సమకూరుతోంది. రోజుకు 5 వేల మందికి అన్నప్రసాదం అందించాలంటే ఏడాదికి రూ. 6 కోట్లు ఖర్చవుతుంది. ప్రస్తుతం వడ్డీ రూపంలో వస్తున్న సొమ్ముతో భారమే అయినప్పటికి దేవస్థానం అధికారులు వివిధ నిధుల్లో నుంచి ఖర్చు చేస్తూ పథకాన్ని కొనసాగిస్తున్నారు. అప్పన్న స్వామిపై భక్తి ప్రపత్తులున్న దాతలంతా ఈ పథకంలో భాగస్వాములై విరాళాలిచ్చి మరెంతో మంది భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

ఉద్యోగం పేరుతో మోసం

మధురవాడ, న్యూస్‌టుడే: ఉద్యోగం పేరుతో మోసగించిన ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ సీఐ కె. లక్ష్మణ మూర్తి తెలిపారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం రామలింగపురానికి చెందిన వై. రమణమ్మ మధురవాడలోని ప్రయివేటు ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహించేది. అదే ఆసుపత్రిలో పనిచేసిన మంజుభార్గవి రమణమ్మకు ప్రభుత్వ ఆసుపత్రిలో కొలువు ఇప్పిస్తానని దఫదఫాలుగా రూ. లక్ష తీసుకున్నట్లు బాధితురాలు ఆరోపించింది. రోజులు గడిచేకొద్దీ ఉద్యోగం రాలేదు సరికదా ఆమె కూడా కనిపించకపోవడంతో బాధితురాలు రమణమ్మ పీ.ఎం.పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఎస్ఐ రాజేష్ కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'ఘోర'క్‌పూర్‌లను దరిచేరనీయొద్దు

కేజీహెచ్‌లో ఆక్సిజన్ సరఫరాదారుకు రూ. 23 లక్షల మేర బకాయిలు

ప్రస్తుతానికి ఇబ్బందులు లేకపోయినా మేలుకోకుంటే ముప్పే



ఆక్సిజన్.. ఊపిరికి మూలం. ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందే రోగులు కోలుకోవాలంటే మందులు ఎంత అవసరమో ఆక్సిజన్ కూడా అంతే కీలకం. అలాంటి ప్రాణవాయువు సరఫరాలో ఇబ్బందులు తలెత్తడం వల్ల గత రెండుమూడు రోజుల్లో ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఉన్న బీఆర్‌డీ ఆసుపత్రిలో పదుల సంఖ్యలో పసికందులు ప్రాణాలు విడిచారు. నగరంలోనూ పలు కీలక ప్రభుత్వాసుపత్రులు ఉన్నాయి. వాటిలోనూ కీలక ఆక్సిజన్ సరఫరా ప్రస్తుతానికి పక్కాగానే ఉంది. కానీ ఆయా ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సరఫరాదారులకు కొంతమేర బకాయిలు పేరుకుని ఉన్నాయి. వీటి చెల్లింపులు చేయడమే కాక ఆక్సిజన్ సరఫరా వ్యవస్థలు కూడా పక్కాగా ఉండేలా చూడాలి.

న్యూస్‌టుడే, వన్‌టౌన్

కింగ్‌జార్జి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆక్సిజన్ (ప్రాణవాయువు) సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేకున్నప్పటికీ గుత్తేదారునికి చెల్లించాల్సిన బకాయిలు పెరిగితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్‌పూర్ ఆసుపత్రి పరిస్థితే ఇక్కడ తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఓ గుత్తేదారు తనకు చెలించాల్సిన బకాయిలు ఇవ్వకుంటే ఆక్సిజన్ సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు. వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి అధికారులు ఆయా బకాయిలను చెల్లించడంతో గండం గడిచింది. ప్రస్తుతం కూడా ఆక్సిజన్ సరఫరా చేసే గుత్తేదారుని సంస్థకు రూ. 23 లక్షల వరకూ బకాయిలున్నాయి. కొద్ది రోజులుగా చెల్లింపులపై ఆంక్షలు ఉండటంతో బకాయిలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆసుపత్రి వర్గాలు కలవరం చెందుతున్నాయి. గోరఖ్‌పూర్ ఆసుపత్రి ఘటన స్థాయిలో పరిస్థితి చేయి దాటకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని ఆసుపత్రి వర్గాలు స్పష్టంచేస్తున్నాయి.



బల్క్ సిలెండర్ల ద్వారా సరఫరా

ప్రస్తుతం ఆసుపత్రిలో బల్క్ సిలెండర్ల పద్ధతిలో ఆక్సిజన్‌ను ఆయా అత్యవసర విభాగాలకు సరఫరా చేస్తున్నారు. అన్ని అత్యవసర విభాగాల్లో కేంద్రీకృత ఆక్సిజన్ సరఫరా వ్యవస్థలున్నాయి. భావనగర్, పిల్లలు, కార్డియాలజీ, క్యాజువాల్టీ, సూపర్‌స్పెషాలిటీ, ప్రసూతి ఇలా అత్యవసరమైన ఏడు విభాగాలకు ఆనుకొని బల్క్ ఆక్సిజన్ సరఫరా యూనిట్లను ఏర్పాటు చేశారు. ఒక్కోచోట మూడేసి బల్క్ ఆక్సిజన్ సిలెండర్లు ఉంటాయి. వాటి నుంచి వార్డులోపల ఉండే అత్యవసర విభాగాలకు పైపుల ద్వారా ప్రాణవాయువు సరఫరా అవుతుంది. ఎప్పటికప్పుడు సిలెండర్ల వినియోగ స్థితిని పరిశీలించేందుకు ప్రత్యేక సిబ్బంది ఉన్నారు. ఇవి కాకుండా అత్యవసర విభాగాల వద్ద ప్రత్యేకంగా ఆక్సిజన్ సిలెండర్లను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రస్తుతానికి ఆక్సిజన్ సరఫరా, డిమాండ్‌లో పెద్దగా ఇబ్బందులు లేవు. బకాయిల విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసి నిధులు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి.



ఆక్సిజన్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న మాస్కు యూనిట్

కేజీహెచ్‌లో వినియోగం అధికమే...

1040	మొత్తం పడకలు
8	అత్యవసం విభాగాలు
200	అత్యవసం విభాగాల్లో పడకలు
10	శస్త్రచికిత్సల థియేటర్లు
95 నుంచి 110	రోజువారీ జరిగే శస్త్రచికిత్సలు

అత్యవసర ప్రాతిపదికన ఆక్సిజన్ అవసరమయ్యే రోగులు: రోజుకు 250 మంది

ఆక్సిజన్ అవసరమయ్యే విభాగాలు:

● పిల్లల వార్డు ● కార్డియాలజీ విభాగంలోని ఐసీసీయూ ● క్యాజువాల్టీ ● ఏఎంసీయూ ● సర్జికల్ ● గైనకాలజీ ● నవజాత శిశువుల్లో కనీసం 70 శాతం మందికి ఆక్సిజన్ ఇవ్వాల్సి ఉంటుంది. ● కేజీహెచ్‌లో ఆక్సిజన్ వినియోగం: ఏడాదికి 7 టన్నులు ● ప్రాణవాయు సిలెండర్ల కోసం చేస్తున్న ఖర్చు: ఏటా రూ. 1.25 కోట్లు

చిన్నారులకే అధికం

కేజీహెచ్‌లో ప్రాణవాయువు ఆధారంగా చికిత్స పొందుతున్న రోగుల్లో చిన్నారులే అధికంగా ఉంటున్నారు. పిల్లల వార్డులో రెండు అత్యవసర విభాగాలున్నాయి. ఇక్కడ రోజుకు కనీసం 80 మంది వరకూ చిన్నారులు ఆక్సిజన్ ఆధారంగా చికిత్స పొందుతుంటారు. ఈ కారణంగా ఈ వార్డును ఆనుకొనే మూడు బల్క్ సిలెండర్లను ఏర్పాటు చేసి సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా వార్డు లోపల మరికొన్నింటిని అందుబాటులో ఉంచుతున్నారు.

'బల్క్' విధానాన్ని మారుస్తాం...

రానున్నరోజుల్లో వార్డుల్లో చికిత్స పొందే రోగులకు ప్రాణవాయువు సరఫరా విధానాన్ని మరింత పటిష్ఠం చేస్తున్నాం. ప్రస్తుతం బల్క్ సిలెండర్ల ద్వారా సరఫరా చేస్తున్నాం. ఈ విధానాన్ని సమూలంగా మార్చుతున్నాం. వీటి స్థానే బల్క్ ట్యాంకర్లను ఆసుపత్రిలో సర్జికల్, సూపర్‌స్పెషాలిటీ, అత్యవసర విభాగాల వద్ద ఏర్పాటుచేస్తున్నారు. ఒక్కో ట్యాంకరు 1.50 టన్నుల సామర్థ్యంతో ఉంటుంది. ఇక్కడి నుంచి పైపులైన్ల ద్వారా ఆయా అత్యవసర విభాగాల కేంద్రీకృత ప్రాణవాయువు వ్యవస్థలకు ఆక్సిజన్ చేరవేయనున్నాం.



–డాక్టర్ .జి.అర్జున, పర్యవేక్షక వైద్యాధికారి, కేజీహెచ్

కొరత రాకుండా నిరంతరం అప్రమత్తం

న్యూస్‌టుడే, మహారాణిపేట



శస్త్ర చికిత్స విభాగంలో వాడుతున్న చిన్న సిలెండర్లు

మాతా-శిశు చికిత్సలే ప్రధానంగా ఉన్న నగరంలోని ప్రభుత్వ విక్టోరియా(ఘోషా) ఆసుపత్రిలో ఆక్సిజన్ వినియోగం ఎక్కువగానే ఉంటోంది. ప్రాణవాయువు కొరత లేకుండా ఆసుపత్రి యాజమాన్యం ముందస్తుగానే ఆక్సిజన్ సిలెండర్లను నిల్వ చేసుకుంటున్నారు.

✤ ఘోషాసుపత్రిలో మేజర్ ఆపరేషన్ థియేటర్‌తోపాటు ఎస్ఎన్‌సీయూ, కుటుంబ నియంత్రణ, లేబర్ రూం విభాగాల్లో ఆక్సిజన్ సిలిండర్లను ఎక్కువగా వినియోగిస్తూంటారు.

✤ ఎస్ఎన్‌సీయూ విభాగంలో ప్రాణవాయువును 'కేంద్ర సరఫరా విధానం' పంపిస్తుంటారు. ఇక్కడ ఒక్కో సిలెండర్ 450 లీటర్ల పరిమాణంలో ఉంటుంది. ఈ విభాగానికి ఇలాంటి పెద్ద సిలెండర్లు వారానికి 5 నుంచి 6 ఖర్చురవుతున్నాయి. గత నెలలో 170 మంది చిన్నారులకు ఆక్సిజన్ సాయంతో వైద్యం అందించారు. వీటిని శివ మెడికల్ ఏజెన్సీ సరఫరా చేస్తోంది.

✤ ఆపరేషన్ థియేటర్‌లో 100 లీటర్ల పరిమాణం ఉండే చిన్న సిలెండర్లను వాడుతారు. ఇలాంటివి ఇక్కడ వారానికి 32 నుంచి 36 వరకు అవసరమవుతున్నాయి. ఈ చిన్న సిలెండర్లను లైఫ్ సర్వీస్ ఏజెన్సీ పంపిణీ చేస్తోంది. కుటుంబ నియంత్రణ విభాగంలో వారానికి రెండు, లేబర్ గది ఐదు సిలెండర్లు వినియోగిస్తారు.

✤ ఇక నిల్వల విషయానికి వస్తే ప్రతీ విభాగంలో అవసరం కంటే అధికంగా నిల్వ చేసుకుంటున్నారు. ఎస్ఎన్‌సీయూ విభాగం అవసరమయ్యే పెద్ద సిలెండర్లు అయిదు వరకు అదనంగా నిల్వ ఉంచుతున్నారు. అలాగే 100 లీటర్ల చిన్న సిలెండర్లు కూడా 20 వరకు నిల్వ చేస్తున్నారు. వివిధ విభాగాల్లో కొరత ఏర్పడితే వేరే బిభాగం నుంచి సిలెండర్లను తెచ్చి వినియోగిస్తున్నారు.



ఎస్ఎన్‌సీయూ విభాగానికి ఆక్సిజన్ సరఫరా చేసే కేంద్రం



వెంటిలేటర్

వెంటిలేటర్ల మాటేమిటి?

పొగ తాగడం ద్వారా జబ్బు పడినవారు, క్షయ సోకిన వారు, స్వైన్‌ఫ్లూ, ఎయిడ్స్ లాంటి ప్రాణాంత వ్యాధుల బారిన పడినవారు చినవాల్తేరులోని ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రికి అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరందరికీ అత్యవసర పరిస్థితుల్లో వెంటిలేటర్లపై ఉంచి ఆక్సిజన్‌ను నిరంతరం అందిస్తూ చికిత్స చేయాల్సి ఉంటుంది. దీనికోసం ఆసుపత్రిలో కేంద్ర సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో సుమారు 300 పడకలు ఉన్నాయి. ప్రతి పడక వద్ద ఒక ఆక్సిజన్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. వాటికి నిరంతరం ప్రాణవాయువు సరఫరా అవుతూనే ఉంటుంది.

ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి పరిస్థితి

పడకలు	ఆక్సిజన్ సరఫరాకు ఖర్చు	
300		నెలకు రూ.2 లక్షలు

– న్యూస్‌టుడే, పెదవాల్తేరు



ఆక్సిజన్ పైపులు

వెంటిలేటర్ల కొరత..

ఛాతీ ఆసుపత్రిలో ప్రధానంగా వెంటిలేటర్ల కొరతగా ఉంది. స్వైన్‌ఫ్లూతో బాధపడేవారు, పొగ తాగడం ద్వారా ఊపిరి పీల్చులేని పరిస్థితిలో ఉన్నవారికి వెంటిలేటర్లపైనే వైద్యం అందించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం నాలుగు మాత్రమే వెంటిలేటర్లు అందుబాటులో ఉన్నాయి. మరో 10 అవసరముంది. అయితే ఇటీవల ఎన్.టి,ఆర్ ఆరోగ్యమిత్ర ద్వారా పది వెంటిలేటర్లను సమకూర్చాలని నివేదిక అందజేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాంబశివరావు తెలిపారు.